సచివాలయాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండల పరిధిలోని సోములవారి పల్లె పంచాయతీకి సంబంధించి నూతనంగా నిర్మించిన 3 సచివాలయాలను ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లా డుతూ రూ.1కోటి 70లక్షలతో ఈ సచివాలయ నూతన భవనాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సచివాలయాల ద్వారా ప్రజల వద్దకే పాలన తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిదే అన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. పంచాయతీలోని నాలుగు సచివాలయాల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం ద్వారా సుమారు 170కోట్లు ఆర్థిక సహాయం అందించిందని అన్నారు. ప్రజలకు ఆపద సమయంలో, కష్టాలలో అండగా నిలిచారని రాబోయే ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శేఖర్‌యాదవ్, సర్పంచ్ మోపూరి శాంతి, ఉపసర్పంచ్ రామకృష్ణారెడ్డి, జడ్పీటీసీ జేష్ఠాధి శారద, ఎంపీటీసీ బాలగురమ్మతో వైకాపా నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 3, మార్చి 2024 | 8 పేజీలు

కడప రైల్వేస్టేషన్‌కి అత్యాధునిక రూపురేఖలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప రైల్వే స్టేషన్‌కి అత్యాధునికతో రూప రేఖలు మారుతున్నాయి. జిల్లా ప్రజల ఆకాంక్ష మేరకి రైల్వే ప్రయాణికులా సౌకర్యాల కోరకు కడప రైల్వే స్టేషన్ లో దాదాపు 40 కోట్ల నిధులతో రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి పథంలో నడపడానికి కృషి చేసిన ఘనత కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అని డిఆర్యుసిసి సభ్యుడు వై.షామీర్ బాషా తెలిపారు.ప్రయాణికుల సౌకార్యాల కోసం సిఓపి పనులు ప్లాట్‌ఫారమ్ 1 నుండి 2 మరియు 3 ప్లాట్‌ఫారమ్ వరకు , ఎఫ్ఓబి పనులు ప్లాట్‌ఫారమ్ 1నుండి 2, 3 వరకు కనెక్షన్ పనులు , ప్లాట్‌ఫారమ్ ఒకృటిలో ఎస్కలేటర్ మరియు స్టేషన్ అభివృద్ధి భవనం పనులు పాక్షిక స్టేషన్ భవనం ప్లాట్‌ఫారమ్ 2 . 3 పొడిగింపు లిగ్రానైట్ ఫ్లోరింగ్ ప్లాట్‌ఫారమ్ 1,2, 3 లిటిటి లకు విశ్రాంతి గదులు లి పార్కింగ్ షెడ్ లి గూడ్స్ షెడ్ మరమ్మతు లి హెచ్ ఎల్ ఆర్ వాటర్ ట్యాంక్ , రోడ్లు మరియు కాలువ పనులు జరుగుచున్నవి.అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కడప జిల్లా కు చోటు వచ్చేలా అభివృద్ధి పథం పై నడిపించేలా కృషి చేసిన ఘనత ఎంపీ అవినాష్ రెడ్డి అని హర్షం వ్యక్తం చేసారు షామీర్ బాష. ఢిల్లీకి వెళ్లిన ప్రతి సందర్భంలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తో కడప రైల్వే స్టేషన్ అమృత్ భారత్ స్టేషన్ పథకం ద్వార నిధులు వచ్చేలా క్రుషి చేసిన ఘనత ఎంపీ అవినాష్ రెడ్డి అని ఆయన కొనియాడారు అంతే కాకుండా 07284/07285 నంద్యాల నుండి కడప వరకు వచ్చే డీఈఎంయు డిఇఎంయు రైలు ను కడప నుండి రేణిగుంట వరకు పొడిగించడం లో తన ముద్ర వేసుకున్న నాయకుడు ఎంపీ అవినాష్ అని కడప జిల్లా ప్రజలు రైల్వే ప్రయాణికులు హర్షం వ్యక్తం చేసారని షామీర్ బాషా తెలిపారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి కోసం కృషి చేస్తారని ధీమా వ్యక్తం పరిచారు.

ప్రగతి సాధనలో వందశాతం లక్ష్యాలను పూర్తి చేయాలి:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రభుత్వ పథకాల ప్రగతి సాధనలో వందశాతం లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి రెవెన్యూ, రీసర్వే మూడవ దశ, ఇనామ్, అసైన్డ్ భూములు, నవరత్నాలు పేదలందరికీ ఇంట్లు రిజిస్ట్రేషన్స్, గ్రామీణ అభివృద్ధి- ప్రాధాన్యత భవనాలు, ఎన్ఆర్ఈజిఎస్ - కరువు మండలాల్లో ఉపాధి పనుల కల్పన, తాగునీరు, పరిశ్రమల శాఖ - ఎంఎస్ఎంఈ క్లస్టర్ లకు భూమి కేటాయింపు, వైద్య ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమం, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమం తదితర అంశాలపై... అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్. జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశానికి రాయచోటి కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, డిఆర్వో సత్యనారాయణ రావు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఆయా ప్రాధాన్యత అంశాలలో సెక్టార్ వారీగా అభివృద్ధి పనులలో పురోగతి సాధించాలన్నారు. ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యం మేరకు జిల్లాలో అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడంలో క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేసి రోజువారి లక్ష్యాలను చేరుకోవాలన్నారు. నవరత్నాలు పేదలందరికీ ఇండ్లు రిజిస్ట్రేషన్ లను త్వరగా పూర్తి చేయాలన్నారు. 3న పల్స్ పోలియో విజయవంతం చేయండి: ఈనెల 3న జిల్లా వ్యాప్తంగా చేపట్టే పల్స్ పోలియో కార్యక్రమంలో నూరు శాతం పిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, కంటి వెలుగు పథకం కింద ప్రభుత్వం నుంచి కంటి అద్దాలు అందగానే లబ్దిదారులకు వెంటనే పంపిణీ చేయాలని సూచించారు. ఆరోగ్యశ్రీ కార్డులకు ఈకేవైసీని పూర్తి చేసి లబ్దిదారులందరికీ త్వరితగతిన ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేయాలన్నారు.

ఉపాధి పనులను విరివిగా కల్పించాలి:

జిల్లాలో క్షేత్రస్థాయిలో పరిస్థితులకు అనుగుణంగా మండలాలలో ఉపాధి పనులు కల్పించాలన్నారు. ముఖ్యంగా కరువు ప్రాంతాలలో సెల్ఫ్ ఆఫ్ వర్క్స్ రూపొందించుకొని మెట్ట ప్రాంతాలలో ఫాం పాండ్స్, పెద్ద చిన్న పర్కులేషన్ ట్యాంకుల నిర్మాణం, మినీ అమృత సరోవర్లు నిర్మించడానికి కృషి

-2లో

సోలార్ విద్యుత్‌కు సబ్సిడీ

పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకం

దిగువ, మధ్యతరగతి వారికి సౌర విద్యుత్ - డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్‌కుమార్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకం కింద దిగువ, మధ్యతరగతి నివాస వినియోగదారులకు సౌర విద్యుత్ పథకంలో భాగంగా సబ్సిడీ అవకాశం కల్పించింది. ఇందుకు సంబంధించి గృహాలకు తగిన రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్ సామర్థ్యాన్ని నిర్దేశించింది. సరాసరి నెలవారీ విద్యుత్ వినియోగ యూనిట్లకు సంబంధించి సున్నా నుండి 150 యూనిట్లకు ప్లాంటు కెపాసిటీ 1-2 కిలోవాట్లుగా నిర్ధారించారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ కింద రూ.30వేల నుండి రూ.60వేల వరకు అందజేస్తుంది. అలాగే 150-300 యూనిట్లకు 2-3 కిలోవాట్ల ప్లాంటు ఏర్పాటుకు రూ.60వేల నుండి రూ.78వేల వరకు ఇవ్వనుంది. 300 యూనిట్లకు సంబంధించి 3కిలోవాట్ల పైన ప్లాంటుకు రూ.78వేలు అందజేయడం జరుగుతుందని ఏపీఎస్‌పీడీసీఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.కిరణ్‌కుమార్ తెలిపారు. దరఖాస్తులను ఆన్‌లైన్, నేషనల్ పోర్టల్‌లో సమర్పించవచ్చునని ఆయన వివరించారు. దరఖాస్తుకు అవసరమైన ఆరుమాసాల విద్యుత్ వినియోగ బిల్లుల పత్రాలను జతచేయాల్సి ఉంటుందన్నారు. ఈ పథకం వ్యక్తిగత నివాస, సమూహ గృహ కామన్ సర్వీసులకు వర్తిస్తుందని ఆయన తెలిపారు. దరఖాస్తుదారులు డిస్కం క్లియరెన్స్ పొందిన పిదప నమోదు చేసుకున్న విక్రేతల నుండి సోలార్ ప్లాంటును ఇన్‌స్టాల్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. నెట్ మీటర్‌ను అమర్చిన పిదప పోర్టల్‌లో బ్యాంకు ఖాతా వివరాలను అప్‌లోడ్ చేస్తే 30 రోజులలోపు సబ్సిడీ మొత్తం జమ అవుతుందన్నారు. ఒక కిలోవాట్ల సోలార్ రూఫ్‌టాప్ ను ఇన్‌స్టాల్ చేయడానికి పైకప్పు మీద పది చదరపు మీటర్ల స్థలం తప్పక ఉండాల్సి ఉంటుందన్నారు. ఇంటి పైకప్పుపై చెట్లు లేదా భవనాల ఛాయలు (నీడలు) పడుతున్న విషయాలను దరఖాస్తులో తెలపాల్సి ఉంటుందన్నారు. ఒక కిలో వాట్ల సోలార్ రూఫ్‌టాప్ ప్యానల్ నెలకు దాదాపు 125 యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుందని తద్వారా వినియోగదారులు కనీస విద్యుత్ బిల్లులను మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ ప్యానల్‌ను సూర్యుని వేడిమిని పీల్చుకోవడం వలన సదరు గృహాలు చల్లగా ఉంటాయని చల్లటి గాలి వీస్తుందని ఆయన గుర్తుచేశారు. వినియోగదారులు 5 నుండి 6ఏళ్లలోపు మూల ధన వ్యయాన్ని తిరిగి పొందుతారని ఆయన వివరించారు. ఈ సమావేశంలో ఏఈ సుబ్బారావు కూడా పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం సాధించేనా..!

విశాలాంధ్ర-కొండాపురం: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తరువాత జరుగిన 1983 ఎన్నికల నుండి 1985 ఉప ఎన్నిక, 1989, 1994, 1999 సంవత్సరాల వరకు వరుసగా 5 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరపున గుండ్లకుంట్ల గ్రామానికి చెందిన పొన్నపురెడ్డి శివారెడ్డి, రామసుబ్బారెడ్డిలు జమ్మలమడుగు నియోజకవర్గంలో విజయం సాధించారు. 2004 ఎన్నికల్లో వై.యస్ రాజశేఖర్ రెడ్డి నాయతక్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టింది. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దేవగుడి గ్రామానికి చెందిన చదిపిరాళ్ల ఆది నారాయణ రెడ్డి పోటీ చేసి విజయం సాధించారు. అప్పటి నుండి 2019 ఎన్నికల వరకు 4 పర్యాయాలు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఓటమి పొందారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉండే జమ్మలమడుగు నియోజకవర్గం 20సంవత్సరాలు గెలుపుకోసం శ్రమించిన గెలుపు అందుకోలేకపోయింది. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ తరపున మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి సోదరుడు, మాజీ ఎమ్మెల్సీ నారాయణ రెడ్డి కుమారుడు సుబ్బరామిరెడ్డి(భూపేష్ రెడ్డి) తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్‌గా బాధ్యతలు చేపట్టి గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ పార్టీ విజయం కోసం తీవ్రంగా శ్రమిస్తున్నాడు. మొదటి నుండి వారి కుటుంబానికి పెద్ద ఎత్తున అనుచర వర్గం ఉంది, వారందరు ఆయనకు మద్దతుగా ఆయన వెంట నడుస్తున్నారు. దానికి తోడు మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి వెంట నడిచిన ఆయన అనుచరులు, ఆయన వైఎస్సార్‌సీపీకి వెళ్లిన తరువాత ఆయన వర్గీయులు పెద్దఎత్తున భూపేష్ రెడ్డి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. పాత, కొత్త నాయకులు విభేదాలు పక్కనపెట్టి సమన్వాయంతో గెలుపుకోసం ముందుకెళుతున్నారు. ఆయన సౌమ్యునిగా, వివాద రహితుడుగా ప్రజల్లో, కార్య కర్తల్లో గుర్తింపు పొందాడు. నిత్యం పార్టీ కార్యక్రమాలతో ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, ఎంపి అవినాష్ రెడ్డిలు ముమ్మ రంగా ప్రచారం చేస్తూ పార్టీలో చేరికలను ము మ్మరం చేశారు. ప్రస్తుత తెలుగుదేశం అభ్యర్థి భూపేష్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి 1994, 1999ఎన్నికల్లో ఓటమి చెందడంతో ఆయన తనయుని మీద కొంత సానుభూతి కూడ ఉంది. దీనికి ఆయన విజయంపైన పెద్ద ఎత్తున ప్రజల్లో చర్చలు జరుగు తున్నాయి. 2024 ఎన్నికల్లో అయిన తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వచ్చేనా అని ప్రజల్లో విస్తృతంగా చర్చలు జరుగుతున్నాయి. భూపేష్ రెడ్డి బాబాయ్ మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి బిజెపిలో ఉండటం కొత్త ఇబ్బంది పరిస్థితి నెలకొంది. కుటుంబం మొత్తం ఏకతాటిపైకి వస్తే మాత్రం పోటీ రంజుగా మారడం ఖాయం అని పలువురు విశ్లేషిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం కోసం నిత్యం శ్రమిస్తున్న భూపేష్ రెడ్డి తీరుపై తెలుగుదేశం పార్టీ అభిమానులు పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రగతి సాధనలో ....

(మొదటి పేజీ తరువాయి) చేయాలన్నారు. రాబోయే వేసవి కాలంలో నీటి ఎద్దడి రాకుండా ఇప్పటినుంచి తగిన ప్రణాళికలు రూపొందించుకొని, నీటి ఎద్దడి నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల శాఖ ద్వారా ఎంఎస్ఎంఈలకు ఉద్యం రిజిస్ట్రేషన్ లను త్వరగా పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి మార్గ దర్శకాలను అనుసరించి రబీలో కరువు మండలాల జాబి తాను రూపొందించాలన్నారు. బెంగాల్ గ్రామ్, గ్రీన్ గ్రామ్ ప్రొక్యూర్ మెంట్ మరియు ఎరువుల పంపిణీ సక్రమంగా నిర్వహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రాధాన్యత భవనాల లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మైన్ డైమండ్ షో

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రపంచంలో అతి పెద్ద జ్యూవెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్, డైమండ్స్ తమ కడప షోరూములో మైన్ డైమండ్స్ షోనిప్రారంభించింది. మలబార్ గోల్డ్, డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యూవెలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ సంబంధించిన మూలమైన సంస్థ. ఈ సంస్థ తమ కడప షోరూములో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభిం చారు.ఈ డైమండ్ షోని ముఖ్య అతిధులుగా వినియోగ దారులు,శ్రేయోభిలాషులు,మలబార్ గోల్డ్, డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు.గారిచే,ఈ డైమండ్ షో లో రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాలు ప్లాటినం ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నారు మీకు నచ్చి సొంతం చేసుకొనే విధంగా కేవలం మలబార్ గోల్డ్, డైమండ్స్ కడప షోరూం లో 02 తేదీ నుండి 7 తేదీ వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుంది అని షోరూం హెడ్ లెసన్ సత్యం తెలియజేసారు.మలబార్ గోల్డ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు 10 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది.ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరలపట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు, నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్ యు ఐ డి బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28 పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ, జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీచేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ,బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది. మలబార్ గోల్డ్, డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యూవెలరీ బ్రాండ్, మలబార్ గ్రూప్ కి సంబందించిన మూలమైన సంస్థ, ఈ సంస్థ తమ వార్షిక ఆదాయంలో నుంచి గణనీయమైన వాటిని సామాజిక సంస్థా గత బాధ్యతరూపంలో ఆరోగ్యం, ఉచిత విద్య, నిరుపేదలకు గృహ నిర్మాణం,మహిళాసాధికారిత, ఇంకా పర్యావరణ రక్షణవిభాగాలలో తమవంతు సాయం అందిస్తుంది. మలబార్ గోల్డ్ డైమండ్స్ ఆభరణాలవిక్రయవ్యా పారంలో ఒక ప్రత్యేకత ఏర్పరచుకుంటూ ఇండియా, ఆస్ట్రేలియా, కెనడా,యూ.కె, యు.ఎస్.ఎ, సింగపూర్, మలేషియా, యు.ఎ.ఇ,ఖతర్,కె.ఎస్.ఎ, ఒమన్, కువైట్, బహ్రెయిన్ దేశాలలో 340కి పైగా షోరూములతో విస్తరించుకొని ముందుకు సాగుతుంది అని స్టోర్ హెడ్ లెసన్ సత్యం వివరించారు.

వివేకా హత్య కేసులో జగన్ రెడ్డి పాత్రపై విచారణ జరపాలి:బత్యాల

విశాలాంధ్ర -రాజంపేట:గొడ్డలి పోటుతోనే బాబాయి చనిపోయారు అని జగన్ రెడ్డి అంత కచ్చితంగా ఎలా చెప్పారని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు శనివారం ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానంద రెడ్డి హత్య కేసులో జగన్ రెడ్డి పాత్రపై విచారణ జరగాలన్నారు.రాజకీయ లబ్ధికోసం వైఎస్ వివేకానంద రెడ్డిని జగన్ ముఠానే హతమార్చిందన్నారు.గొడ్డలి పోటుతోనే బాబాయి చనిపోయారు అని జగన్ రెడ్డి అంత కచ్చితంగా ఎలా చెప్పారన్నారు.సీబీఐ విచారణ పిటిషన్ వేస్తానని సునీతమ్మ అంటే జగన్ ఎందుకు ఆపారని మొదట సీబీఐ విచారణ కోరిన జగన్ రెడ్డి తరువాత వద్దు అనడం వెనుక కారణాన్ని రాష్ట్ర ప్రజలకు చెప్పాలన్నారు.సీఎం అయిన తరువాత జగన్ రెడ్డి సీబీఐ విచారణ పిటిషన్ ను ఎందుకు వెనక్కి తీసుకున్నారు.బాబాయిని చంపిన అబ్బాయిని జగన్ రెడ్డి రక్షించడం వెనుక అంతర్యం ఏమిటన్నారు.వివేకా ఎలా చనిపోయారో జగన్ కి తెలుసు, మరి దాన్ని ఎందుకు దాచాలనుకుం టున్నారని ప్రశ్నించారు.జగన్ రెడ్డి సీఎం కాగానే కేసు విచారణలో పురోగతి ఎందుకు ఆగిపోయిం దన్నారు. తన తండ్రికి న్యాయం చేయాలని కూతురు పోరాడుతుంటే తమ్ముడిని సీబీఐ అరెస్ట్ చేయకుండా జగన్ అడ్డుపడ్డారన్నారు.హై ప్రొఫైల్ కేసులో కూడా ఇంత జాప్యానికి జగన్ రెడ్డి కారణం అని సునీతమ్మ చెప్పారు.నిజం బయటకు రాకుండా సీఎం జగన్ రెడ్డి ఆపుతున్నారు.కర్నూలులో అవినాష్ ను అరెస్టు చేయడానికి వస్తే ఉద్రిక్త వాతావరణం సృష్టించింది వైసీపీ నేతలే అన్నారు.తన సోదరి వైఎస్ సునీత రెడ్డి అడుగుతున్న ప్రశ్నలకు జగన్ రెడ్డి అండ్ కో సమాధానం చెప్పాలన్నారు. జగన్ రెడ్డి ఇప్పటికైనా ప్యాలెస్ నుంచి బయటకు వచ్చి వివేకానందరెడ్డిని చంపిన నిజం ఒప్పుకోవాలన్నారు.ఇప్పటికైనా వైసీపీ శవ రాజకీయాలు చేయడం మానుకోవాలన్నారు.ముఖ్యమంత్రిగా కొనసాగేందుకు జగన్ కు కనీస అర్హత కూడా లేదన్నారు.ఆడబిడ్డకు న్యాయం చేయలేని సీఎం రాష్ట్రంలో ఉన్న అక్కచెల్లెమ్మలకు ఏం న్యాయం చేస్తారన్నారు.విలువలు, విశ్వసనీయత, మాట తప్పను.. మడమ తిప్పను లాంటి సోది డైలాగులు చెప్పడం ఇకనైనా వైసీపీ నాయకులు ఆపాలన్నారు.వివేకాను చంపిన వారిని వదిలిపెడితే మంచికి, చెడుకు అర్థం లేకుండా పోతుందన్నారు.పేదలు, పెత్తందార్లకు మధ్య యుద్ధం కాదు... హంతకులకు, రాష్ట్ర ప్రజలకు మధ్య యుద్ధం అన్నారు.హత్యా రాజకీయాలకు... అభివృద్ధి రాజకీయాలకు మధ్య యుద్ధం అనివంచన, మోసం, కుట్రలు, కుతంత్రాలు చేసే పార్టీకి... అభివృద్ధి, సంక్షేమం చేసే పార్టీలకు మధ్య యుద్ధం అన్నారు.సునీతమ్మ చేస్తున్న న్యాయపోరాటంలో ఆమెకు టీడీపీ అండగా ఉంటుందన్నారు.వివేకానంద రెడ్డిని క్రూరంగా గొడ్డలితో నరికి నరికి చంపిన నరహంతకులకు శిక్ష పడకపోతే రేపు పౌరుని మాన, ప్రాణాలకు కూడా రక్షణ ఉండదన్నారు.కావున సునీతమ్మ న్యాయపోరాటానికి 5 కోట్లమంది ఆంధ్రులు పార్టీలకు అతీతంగా అందరూ మద్దతు ఇవ్వాలన్నారు.మన మాన, ధన ప్రాణాలకు రక్షణ ఉండాలంటే కచ్చితంగా సునీతమ్మ చెప్పినట్లుగా జగన్ రెడ్డిని ఓడించాలన్నారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యం

టీ.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు చంద్రబాబు తోనే సాధ్యం అవుతుంది, విద్యావ్యవస్థ పతనానికి కారకులైన జగన్ రెడ్డికి విద్యార్థులు తొలి ఓటుతో బుద్ధి చెప్పాలని తెలుగు నాడు విద్యార్థి సమైక్య టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ పిలుపునిచ్చారు. శనివారం కడప నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తిరుమలేష్ మాట్లాడుతూ విద్యార్థులకు మేనమామగా ఉంటానని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక జగన్ రెడ్డి కంస మామగా మారి విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసి విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేశారన్నారు. పూటకొక జీవోలు తికమక నిర్ణయాలతో కేజీ నుంచి పీజీ వరకు విద్యార్థులు ఉపాధ్యాయుల జీవితాలతో చెలగాటం ఆడుకున్నారన్నారు.గత తెలుగుదేశం ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ అందించి ఉన్నత చదువులకు బాటలు వేసి విదేశీ విద్యతో విదేశాల్లో కూడా చదువుకునే సౌలభ్యం కల్పిస్తే ఇప్పుడు జగన్ ప్రభుత్వం జీవో నెంబర్ 77 తీసుకువచ్చి ప్రైవేట్, ఎయిడెడ్ కళాశాలల్లో పీజీ చదివే విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తేసి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసి చదవాలనుకున్న విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేశారన్నారు. డిగ్రీ చదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ పథకానికి రాజకీయ రంగును రుద్దుకుని జగనన్న విద్యా దీవెనగా పేరు మార్చి ఒక్కసారిగా రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ ఒక విద్యా సంవత్సరానికి నాలుగు విడతల్లో వేస్తా అని చెప్పి సకాలంలో ఫీజు రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు ఫీజు చెల్లించలేక, కళాశాలల యాజమాన్యాల చేత ఫీజులు చెల్లించాలని ఒత్తిడి గురవుతూ, మాటలు పడుతూ తీవ్ర ఇబ్బందులను డిగ్రీ విద్యార్థులు చూశారు. ప్రభుత్వం నుండి రావలసిన జగనన్న విద్యా దీవెన డబ్బులు పూర్తిగా రాకపోవడంతో కొన్ని ప్రైవేట్ కళాశాలల యజమాన్యాలు కళాశాల నిర్వహణకు అప్పులు తెచ్చుకొని నడుపుతూ ఆత్మహత్య చేసుకునే దుస్థితికి ఈ ప్రభుత్వం తీసుకు వచ్చిం దని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో మౌలిక వసతులు సరిగా లేక అధ్యాపకుల కొరతతో సతమతమవుతున్నాయి మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు నాణ్యమైన భోజన సదుపాయాన్ని దూరం చేశారు హాస్టల్ విద్యార్థులకు పెరిగిన నిత్యవసర ధరల అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడారన్నారు. నాడు నేడు పథకం రంగులు కొట్టి ఫోటోలు తీసుకుని ప్రచార ఆర్భాటాలు చేసుకుంటే మార్పు రాదని పాఠశాలల్లో మౌలిక వసతులు తాగునీరు, మరుగుదొడ్లు తరగతి గదులు పరిశుభ్రత టీచర్ పోస్టులు భర్తీ చేస్తే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని గుర్తు చేశారు. కేజీ నుంచి పీజీ వరకు ప్రతి విద్యార్థిని దగా చేసిన వ్యక్తి జగన్ రెడ్డి అని దుయ్యబట్టారు రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అరాచక పాలనపై విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాలపై విద్యార్థులలో చైతన్యం నింపి విద్యార్థి ఓటుతోనే జగన్ను గద్దె దించేందుకు టీ.ఎన్.ఎస్.ఎఫ్ నిర్విరామంగా కృషి చేస్తుందని విద్యార్థుల భవిష్యత్తుకి చంద్రబాబు గ్యారెంటీ అని ప్రతి ఒక్క విద్యార్థి తెలుగుదేశం పార్టీని ఆదరించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో టీఎన్ఎస్ఎఫ్ నగర అధ్యక్షుడు అనిల్, పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ విశ్వనాథ్, జిల్లా నాయకులు లోకేష్, సమీర్, అక్షయ్ కుమార్ రెడ్డి నగర నాయకులు వై.రెడ్డి బాబు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వంలోనే సంక్షేమం, అభివృద్ధి

ఎస్ బి అంజద్ భాష, నగర మేయర్ కే సురేష్ బాబు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : గత ఏ ప్రభుత్వంలో జరగలేని అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోని జరుగుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ బి అంజద్ భాష, నగర మేయర్ కే సురేష్ బాబులు సంయుక్తంగా పేర్కొన్నారు. శనివారం స్థానిక కొండాయపల్లె 6వ డివిజన్ విద్యుత్ నగర్ నందు కార్పొరేటర్ నాగేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం రూ.35 లక్షల నిధులతో నిర్మించిన కేసీ కెనాల్ కల్వర్టు రోడ్డు ల ప్రారంభ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజద్ భాష, నగర మేయర్ కే సురేష్ బాబులు మాట్లాడుతూ మన జిల్లా వాసి అయిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా ముందుకెళ్తూ అభివృద్ధి చేస్తోందని అన్నారు. ఈరోజు ఎంతో మంచి రోజని విద్యుత్ నగర్ నందు కేసీ కెనాల్ కల్వర్టు మరియు రోడ్డు లను విస్తరింపచేసి అనుకూలంగా నిర్మాణం చేయడం జరిగిందని చెప్పారు. ఎక్కడా లేనివిధంగా ఈ ప్రభుత్వంలో అంత అభివృద్ధి జరుగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజద్ భాష, నగర మేయర్ కే సురేష్ బాబులతో పాటు కార్పొరేటర్లు డివిజన్ ఇన్చార్జులు ఆర్ వి రమణ, బండి ప్రసాద్, మల్లికార్జున, రామ లక్ష్మణ్ రెడ్డి, సుబ్బరాయుడు, రామచంద్ర, షేక్ మొహమ్మద్ షఫీ, నాయకులు నారపరెడ్డి సుబ్బారెడ్డి, తోట కృష్ణ బంగారు నాగయ్య యాదవ్, వినోద్, దాసరి శివ, కృష్ణారెడ్డి, మనోజ్ కుమార్ హనుమంతు సందీప్, ఎల్లారెడ్డి, సుధాకర్ నాయుడు, సుబ్బరాయుడు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యం:తహాశీల్దార్

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తహసిల్దార్ జరీనా తెలిపారు. శనివారం మడితాడు, పెద్దినేని కాలువ, ముడుంపాడు గ్రామపంచాయతీలలో 14 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. నిర్మాణంలో ఉన్న టాయిలెట్లు త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రజలకు వీలుగా ఉండేలా, వికలాంగులు ఇబ్బందులు లేకుండా పరీక్షా కేంద్రానికి వచ్చేలా ఏర్పాట్లు చేయాలన్నారు. తాగునీరు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనాథ్, రెడ్డి బిఎల్వోలు పాల్గొన్నారు.

డా.సుధ ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-బద్వేల్ : బద్వేల్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఆరవ రోజు 28వ వార్డులోజోరుగా సాగుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారం పార్టీ శ్రేణులతో బద్వేల్ మున్సిపాలిటీలోని 28వ వార్డ్ భారీగా జనాలతో జోరుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే డాక్టర్ సుధ జన సమూహం తో ఒక తిరుణాల, జన సముద్రంలో మారిపోయింది. ఇంటింటికి వెళ్లి పలకరిస్తూ ముందుకు సాగారు వృద్ధులు మాట్లాడుతూ ఒకప్పుడు తెలుగుదేశం ప్రభుత్వంలో పెన్షన్ కోసం కార్యాలయాల వద్ద నిలబడి వరసలలో గంటల గంటల తరబడి కాపు కాసే వార మని, ఈనాడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వాలంటరీల ద్వారా పెన్షన్ ఒకటవ తేదీ తెల్లవారక ముందే ఇంటి తలుపులు కొట్టి మరీ పింఛన్ ఇస్తున్నారని తెలిపారు. బద్వేల్ మున్సిపాలిటీలో ఒకప్పుడు రోడ్లు దుస్థితి వర్షం వస్తే బుడదమయమై ఎంతో ఇబ్బందులు పడేవారమని, ఈనాడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో సిమెంట్ రోడ్లు వేసి అన్ని విధులను అద్దంలో చేశారని పేర్కొన్నారు ఇచ్చిన మాట ప్రకారం నూరు శాతం హామీలుఅమలు చేశారని తెలిపారు. అలాగే ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమ పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, వైయస్సార్ పార్టీ వంకెల పెద్ద పోలిరెడ్డి , డాక్టర్ శ్రీను, వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు చెన్న కృష్ణారెడ్డి, వైయస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె రోడ్డుపైకి వచ్చేటప్పుడు వాహనదారులు రోడ్డు నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని ఎస్సై ఎస్ఎంకె హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా చుండుపల్లె మండల కేంద్రంలో ఆయన వాహనాలు తనిఖీ నిర్వహించారు. ప్రతి ఒక్క వాహనదారుడు వాహనాల యొక్క రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలని లేనిపక్షంలో జరిమానాలు విధించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. అతివేగంగా నడపడం.మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని అటువంటి వాహనదారులపై కేసులు నమోదు చేసి వాహనాలను చేయడం జరుగుతుందని, మద్యం తాగి వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలకు గురై అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆయన వాహనదారులకు తెలియజేశారు. రికార్డులు సక్రమంగా లేని పలు వాహనాలకు ఆయన జరిమానాలు విధించారు. కార్యక్రమంలో ఆయన వెంట మండల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షిద్దాం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్దానిక నెహ్రూ రోడ్డులోని శ్రీ వేదవ్యాస డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్-1 యూనిట్ ఆధ్వర్యంలో రెండవ రోజు పెద్దశెట్టిపల్లె గ్రామంలో విధ్యార్ధిని, విధ్యార్ధులు కలిసి మొక్కలు నాటారు. ఈ సంధర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఎల్.నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరాణాన్ని పరిరక్షించాలని అన్నారు. కళాశాల ప్రెసిడెంట్ జి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ మానవ మనుగడ వృక్షాలతోనే ఆధారపడి ఉందని, వృక్షాలను మనం రక్షిస్తే అవి మానవ మనుగడకు రక్షిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌లు వి.రామలక్ష్మిరెడ్డి, కె.నాగరాజు, యాసీన్‌తో పాటు విధ్యార్ధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

బాబు గ్యారెంటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పుత్తా

విశాలాంధ్ర - కమలాపురం : నగర పరిధిలోని 5.16.19.20 వార్డులలో తెలుగుదేశం పార్టీ శ్రేణులుబాబు గ్యారెంటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యువ నాయకులుపుత్తా నరసింహారెడ్డి పుత్తా చైతన్య రెడ్డి పుత్తా సాయి నరసింహారెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలన్ని ఎండగడుతూ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కేవలం బాబు తో సాధ్యమని ప్రజలకి భరోసాని ఇస్తూ తెలుగుదేశం చేపట్టిన బాబు గ్యారెంటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి కమలాపురం తెలుగుదేశం ఇంచార్జ్ పుత్త నరసింహారెడ్డి అన్నారు నగరంలో పలు వార్డులలో ఇంటింటికి తిరుగుతూ మహిళలు రైతులు ప్రజలను కలిసి బాబు ప్రకటించిన మ్యానిఫెస్టోలోని పథకాలని వివరిస్తూ ప్రత్యేకించి మహాశక్తి పథకం గురించి వివరిస్తూ ముందుకు సాగారు. అవినీతిని ఖండిస్తూ అభివృద్ధికి మారుపేరు తెలుగుదేశం పార్టీ అని అవినీతికి మారుపేరు వైఎస్ఆర్సిపి అని పేర్కొన్నారు. అంతకుముందే యువకులు తెలుగుదేశం పార్టీలో లోకి చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి. నగర అధ్యక్షుడు దివాకర్ రెడ్డి జిల్లా మైనార్టీ నాయకుడు ఖాదర్ బాషా ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి రైతు నిజగవర్గ అధ్యక్షులు చాపాడు ప్రభాకర్ రెడ్డి కాపు నియోజకవర్గం ప్రచార నాయకుడు దాది రామయ్య తెలుగు యువత అధ్యక్షుడు. పుత్తా ఎల్లారెడ్డి కంకర సుబ్బారెడ్డి నబి రెడ్డి కరీం బీసీ యాదవ్ ఎస్సీ ఉపాధ్యక్షుడు మేరియన్ ప్రసాద్ ఫక్రుద్దీన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పౌష్ఠికాహారం అందించి పిల్లల ఆరోగ్యం కాపాడాలి :సిడిపిఓ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్ వాడి కేంద్రాలకు వచ్చే చిన్న పిల్లలకు సకాలంలో పౌష్ఠికాహారం అందించి పిల్లల ఆరోగ్యాన్ని కాపాడాలని సిడిపిఓ సౌభాగ్యమ్మ అంగన్ వాడి సిబ్బందిని ఆదేశించారు. అన్నమయ్య జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి అదేశాల మేరకు శనివారం శెట్టిగుంట 1, 2, 3, రెడ్డిపల్లి -1, రెడ్డిపల్లి అరుంధతివాడ, హరిజనవాడ లలోని అంగన్ వాడి కేంద్రాలలో మౌళిక వసతుల కల్పనపై సిడిపిఓ సౌభాగ్యమ్మ ఆఖస్మింగా తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు అక్షరాభ్యాసంకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అంగన్ వాడి కేంద్రాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పిల్లల్లో రక్తహీనత సమస్యలు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.పిల్లల బరువు, ఎత్తు పరిశీలించి నివేదిక లలో నమోదు చేయాలన్నారు. వ్యక్తి గత పరిశు భ్రత కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.పిల్లల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయరాదన్నారు. సిడిపిఓ వెంట సూపర్ వైజర్ లు గుణవతి, యశోధ పాల్గొన్నారు.

వైసిపి రాష్ట్ర మైనారిటీ వైస్ ప్రెసిడెంట్‌గా షేక్ ఇస్మాయిల్

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో శనివారం కమలాపురం ఎమ్మెల్యే పి రవి రెడ్డి సమక్షంలోవైసిపి రాష్ట్ర మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ గా షేక్ ఇస్మాయిల్ నియామక పత్రాన్ని ఎమ్మెల్యే పి రవి రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకువైసిపి రాష్ట్ర మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ గా షేక్ ఇస్మాయిల్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరంవైసిపి రాష్ట్ర మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో పార్టీ ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి కడప ఎంపీ అవినాష్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు కే సురేష్ బాబు, ఎమ్మెల్యే రవి రెడ్డి కృషి చేసిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అంతకుముందేవైసిపి రాష్ట్ర మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ షేక్ ఇస్మాయిల్ ఎమ్మెల్యే పి రవి రెడ్డి కి ఘనంగా సన్మాన కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి డిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ రాజుపాలెం సుబ్బారెడ్డి జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి ఉప ఎంపీపీ చెన్నకేశవరెడ్డి వర్క్ బోర్డు సభ్యుడు సావలి జావిద్ హుస్సేన్ నూర్ లాహిఇ ఖాద్రీ కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

రాముడు నడియాడిన గడ్డ ఒంటిమిట్ట

కంచి కామకోటి పీఠాధిపతి శ్రీశ్రీ జయేంద్ర సరస్వతి



విశాలాంధ్ర-ఒంటిమిట్ట : దక్షిణ భారతదేశంలోనే కోదండరాముడు నడియాడిన ప్రాంతమని ఇది కోదండరామాలయమని శ్రీశ్రీ కంచి కామకోటి పీఠాధిపతి శ్రీశ్రీ జయేంద్ర సరస్వతి అన్నారు. శనివారం ఆయన తిరుమల దర్శనార్థం వెళుతుండగా కోదండరామ ఆలయంను దర్శించారు. ఆయనకు టీటీడీ అధికారులు డిప్యూటీ ఈఓ నటేష్‌బాబు, వేదపండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీశ్రీ జయేంద్ర సరస్వతికి టీటీడీ వేదపండితులు స్థల పురాణం, రామాలయ చరిత్ర క్షుణ్ణంగా వివరించారు. అనంతరం జయేంద్ర సరస్వతి మాట్లాడుతూ రామాలయ అభివృద్ధి చాలా ప్రాశస్త్యం కలదని ఈ రామాలయం జాంబవంతుని ప్రతిష్ట అని అందుకు నిదర్శనంగా రామాలయ ప్రాంతంలో జాంబవంతుని విగ్రహం ప్రతిష్ట చేయాలని ఆయన టీటీడీ అధికారులకు సూచించారు. దాంతో పాటు భాగవతం రచించిన బమ్మెరపోతన విగ్రహాన్ని కూడా పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి పార్కు నిర్మించాలని అలాగే ఈ వావిలకొలను సుబ్బారావు మీద రామాయణం ఘట్టాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. అలాగే పురావస్తు శాఖ అధికారులు కొందరు ఇబ్బందులు పెడుతున్నారని ఇది మంచి పద్దతి కాదని పురావస్తు శాఖ అదికారులు రామాలయ అబివృద్దికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, వేదపండితులు, రామాలయ భక్తులు పాల్గొన్నారు.

డ్రైవింగ్ స్కూల్ ప్రారంభంలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి:సంబేపల్లె మండలం దేవపట్ల లో ప్రొఫరైటర్ సుబ్రమణ్యం నాయక్ చే ఏర్పాటు చేసిన రీతూ డ్రైవింగ్ స్కూల్ ప్రారంభంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, ఆవుల మల్లికార్జున రెడ్డి లతో కలసి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు. డ్రైవింగ్‌లో ఉత్తమ శిక్షణ, మెలకువలు నేర్పించి ఉత్త మ డ్రైవర్లుగా తీర్చిదిద్దాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తిక్కం ఆనంద రెడ్డి, జిలాన్, వలీ తదితరులు పాల్గొన్నారు.

పాస్ పోర్ట్ పోయినది

అన్నమయ్య (జిల్లా), పుల్లంపేట మండలం, రామాపురం (విలేజ్) బావికాడపల్లి (పంచాయితీ) తిప్పాయపల్లి (పోస్ట్)లో నివాసం ఉన్నటువంటి పారా సుబ్బయ్య S/o పారా లింగయ్య అయిన నేను బావికాడ పల్లె నుండి రాజంపేటకు పాస్ పోర్ట్ జిరాక్స్ చేసుకునేందుకు ద్విచక్ర వాహనంలో వెళు తుండగా మార్గమధ్యంలో నా ఒరిజినల్ పాస్ పోర్ట్ పోయింది. చుట్టుపక్కల ఎంత వెతికిన నా ఒరిజినల్ పాస్ పోర్ట్ దొరకలేదు.నా పాస్పోర్ట్ నెంబర్ :- T4182627. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయగలరని మనవి. ఫోన్ నెంబర్స్ 9704935123, 9000265011.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా కక్షిదారుడైన చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ మేనేజర్‌వారి సూచనల మేరకు ఇచ్చిన భోగట్టా ప్రకారం అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం, సర్వేనెం.1034, డి.నెం.4-67-జి-20 లో నివాసముండు జాఫర్ సాహెబ్ గారి కుమారుడు సయ్యద్ కరీముల్లా మరియు సయ్యద్ కరీముల్లా గారి భార్య సయ్యద్ లతీఫున్నీసా అను వారలకు సంబంధించిన ఈ దిగువ కనబరచిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తికి సంబంధించిన లింక్ డాక్యుమెంట్ నెం.630/2004, తేది: 06.04.2004 దారపోయినవి. సదరు విషయమై రాజంపేట పోలీస్ స్టేషన్ నందు తేది: 18.02.2024న ఫిర్యాదు చేయగా వారు నాన్ ట్రేసబుల్ సర్టిఫికెట్‌ను ఇచ్చియున్నారు. కరీముల్లా గారు ఈ క్రింది షెడ్యూలు దాఖలా అస్తి యొక్క నఖలు పత్రంతో రుణమంజూరి విషయమైన సంప్రదించియున్నారు.సదరు విషయమై ఎవరికైనా ఏలాంటి అభ్యంతరములు, అక్షేపణలు వున్న యెడల 7 రోజులలోపు దిగువ సంతకందారుకు రాత పూర్వకంగా తెలియజేయగలరు. లేనియెడల ఏలాంటి అభ్యంతరములు ఆక్షేపణలు లేవని భావించి రుణ మంజూరి చేయబడును.

షెడ్యూలు:-కడప జిల్లా, రాజంపేట సబ్ జిల్లా రాజంపేట మున్సిపాలిటీ ఏరియా, రాజంపేట గ్రామం, 4వ వార్డు, యర్రబల్లి ఏరియా, సర్వేనెం.1034/1, డి.నెం.4/67-జి-20 లోని ఆర్.సి.సి. ఇల్లు గల స్థలం **హద్దులు: ఐటంనెం.1:** తూర్పు: షేక్ సాబ్‌జాన్‌కు చెందిన ఇల్లు, పడమర: మున్సిపాలిటీ రోడ్డు, ఉత్తరం: రామిరెడ్డికి చెందిన స్థలం, దక్షిణం: మున్సిపాలిటీ రోడ్డు. ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: ఉత్తరం వైపు: 38.94చ.అ., దక్షిణం వైపు: 38.28అ. మరియు ఉత్తరం - దక్షిణం: తూర్పు వైపు: 23.43అ. పడమర వైపు: 27.39అ. వెరశి యొక్క విస్తీర్ణం 109 చ.గ

ఐటంనెం.2:-స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర: -ఉత్తరం వైపు: 36.3అ. దక్షిణం వైపు: 38.94అ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: తూర్పు వైపు: 24.75అ., తూర్పు వైపు: 22.11అ. వెరశి 97.93చ.గ.

పై రెండు ఐటంల యొక్క పూర్తి 206.93చ.గ.ల స్థలంలో నిర్మించిన ఆర్.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్‌కు కొలతలు: తూర్పు నుండి పడమర: ఇరువైపులా 30అ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: ఇరువైపులా 40అ. వెరశి మొత్తం 1200 చ.అ. ద్వారములు, ద్వార బంధనములు, వైరింగ్ బల్బులు, ఎలక్ట్రిసిటీ మీటరు నెం. 20135, బోరు మోటారు, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా.

ఎన్.ఎన్.సునీల్‌కుమార్, M.S., B.M., B.L., అడ్వకేట్,
డి.నెం.1-4-348బి, ఎంకెఆర్.బిల్డింగ్స్, కుమ్మరతోపు, తిరుపతి, సెల్: **9440259259, 8297259259**

నగర పంచాయతీ కార్యాలయం ముందు

ఖాళీ బిందెలతో మహిళలు నిరసన

విశాలాంధ్ర – కమలాపురం : నగర పంచాయతీ కార్యాలయం ముందు ఖాళీ బిందెలతో మహిళలునిరసన కార్యక్రమం నిర్వహించారు గత 20 రోజులుగా 11 వ వార్డు ప్రజలు పోలీసులైన్. ఆక్సా నగర్ తాగునీరు సమస్యలు ఎదుర్కొంటున్నారంటూ వార్డు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు పైప్ లైన్ మరమ్మతులు ఉండడం వలన సరైన సమయంలో త్రాగునీటిని అందించడంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు మహిళలకు వివరించారు. త్రాగునీరు పైప్ లైన్ త్వరగా మరమ్మతులు చేయించి త్రాగునీరు అందిస్తామని తెలిపారు.

తల్లే మొదటి దైవం:కరస్పాండెంట్

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : సమాజంలో మొట్టమొదటి దైవం అని విజ్ డమ్ సిబిఎస్ఇ విద్యాసంస్థల కరస్పాండెంట్ టి.ప్రదీప్ పేర్కొన్నారు.మార్చి 2 న శనివారం రైల్వేకోడూరు టౌన్ కొత్త బజారులోని విజ్ డమ్ సిబిఎస్ఇ సెంట్రల్ నందు వైభవంగా జరిగిన తల్లికి వందనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్దిని విద్యార్థులు తమ తల్లుల పాదాలు కడిగి పువ్వులతో భక్తిశ్రద్దలతో పూజించి వారి నుండి దైవ ఆశీస్సులు పొందాలన్నారు.తల్లులు తమ పిల్లల పై అక్షింతలు వేసి ఆశీర్వదించారు.భక్తి పారవశ్యం పరవసించింది. తల్లిదండ్రుల ప్రాముఖ్యతను వారిని ఏలా గౌరవించాలో పలు అంశాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ డైరెక్టర్ మదన్ మోహన్, ప్రిన్సిపాల్ ప్రియాంక,పాఠశాల సిబ్బంది,విద్యార్థిని, విద్యార్థుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే రవి రెడ్డి

విశాలాంధ్ర – కమలాపురం : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాజోలి వీరనారాయణరెడ్డి ఆహ్వానం మేరకు కమలాపురం ఎమ్మెల్యే పి రవి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే పి రవి రెడ్డి. ధర్మపత్ని అరుణమ్మ. కుమార్తె డాక్టర్ రమ్యత రెడ్డి.లు హాజరయ్యారు నూతన గృహప్రవేశ వేడుకలలో వైయస్ఆర్సీపీ నాయకుల సందడి నెలకొంది. అనంతరం ఎమ్మెల్యే పి రవి రెడ్డి రాజోలి వీరనారాయణరెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందే రాజోలి ఆర్ వి ఎన్ ఆర్ ఎమ్మెల్యే దంపతులకు పుష్పగుచ్ఛాలతో స్వాగతం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి డిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ రాజుపాలెం సుబ్బారెడ్డి జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి ఉప ఎంపీపీ చెన్నకేశవరెడ్డి నగర వైస్ చైర్మన్ మహమ్మద్ సాదిక్ జావిద్ హుస్సేన్ నూర్ లాహిఇ మార్కెట్ యార్డ్ సభ్యుడు మర్రి సుబ్బన్న వార్డ్ కౌన్సిలర్ రాజోలు నిఖిల్ రెడ్డి నగర కో-ఆపరేటర్ సభ్యులు వార్డ్ కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ఇన్చార్జి నాయకత్వంలో పనిచేయాలి:అబ్జర్వర్

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథనాయుడు అద్వర్యంలో నే అందరూ పనిచేయాలని నియోజకవర్గ అబ్జర్వర్ హెమాంబధర్ రావు పేర్కొన్నారు.శనివారం తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ అధిష్టాన వర్గం ఆదేశాల ప్రకారం నడుచుకోవాలన్నారు.ఎవరి మాటలు నమ్మవద్దని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.పార్టీలోకి ఎవరూ వచ్చినా అందరూ నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథనాయుడు కిందనే పని చేయాలన్నారు.ఎవ్వరి మాటలు నమ్మవద్దన్నారు.అను పార్టీలోకి ఎవరూ వచ్చినా అందరూ టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళలు వీరాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నగరాభివృద్ధిలో అన్ని కూడళ్లను అభివృద్ధి చేస్తాం

ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్‌బి అంజాద్ భాష, నగర మేయర్ కే సురేష్ బాబు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కడప నగరాభివృద్ధిలో భాగంగా కడప నగరాన్ని అతి సుందరంగా తీర్చిదిద్దే ఆలోచనలో భాగంగానే అన్నమయ్య సర్కిల్‌ను అభివృద్ధి చేయడం జరిగిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్‌బి అంజాద్ భాష, నగర మేయర్ కే సురేష్ బాబు లు సంయుక్తంగా పేర్కొన్నారు. శనివారం స్థానిక అన్నమయ్య సర్కిల్ వద్ద స్థానిక కార్పొరేటర్ నారాయణ రావు, నాయకుడు శివ కేశవ సంయుక్త ఆధ్వర్యంలో అన్నమయ్య 12 అడుగుల కాంస్య విగ్రహాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజాద్ భాష, నగర మేయర్ కే సురేష్ బాబు ల చేతుల మీదుగా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.బి. అంజాద్ భాష మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి కీర్తనలు రాసిన మహా భక్తుడు అన్నమయ్య 12 అడుగుల కాంస్య విగ్రహాన్ని శనివారం అన్నమయ్య సర్కిల్లో ప్రతిష్టించడం, ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాబోవు రోజుల్లో కూడా ఒక మంచి సుందర నగరంగా తీర్చిదిద్దాలని క్లీన్ కడప గా తీర్చిదిద్దాలని ఆలోచనలు కడప నగర అభివృద్ధికి అడుగులు ముందుకు వేయడం జరుగుతుందన్నారు. ఈ అడుగులు ముందుకు సాగాలంటే అంటే ప్రజలు మరొక్కసారి ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నీ మరలా రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండేందుకు అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. నగర డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు, నాయకురాళ్ళు పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈ సర్వేకు సహకరించండి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల పనితీరును మెరుగుపరుచుటకు, అభివృద్ధిని వేగవంతం చేయటకు నిర్వహించనున్న ఎంఎస్ఎంఈ సర్వేకు సహకరించాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పట్టణ ప్రాంతాలో వార్డ్ అమెనటీస్ సెక్రటరీలు, ఈ సర్వే ఎంఎస్ఎంఈ సర్వే అండ్ సపోర్ట్ అనే మొబైల్ యాప్ ద్వారా చేస్తారన్నారు. జనరల్ మేనేజర్, జిల్లా పరిశ్రమల కేంద్రం, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మరియు జోనల్ మేనేజర్ ఏపీఐఐసీ వారి పర్యవేక్షణలో సర్వే జరుగుతుంది. సర్వే పురోగతిని ప్రతి వారం జిల్లా కలెక్టర్ గారు సమీక్షించి మరియు తగు ఆదేశాలను జారీ చేయడము జరుగుతుంది. పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, దీనిలో భాగంగా ఈ సర్వే జరుగుతుందని తెలిపారు. ఎంఎస్ఎంఈ లను డిజిటల్ ప్లాట్ ఫారంలోనికి తీసుకురావడం, వీటిని ఎంఎస్ఎంఈ వన్ పోర్టల్ కు అనుసంధానించడం, నమోదు కాని వ్యాపారాలను కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఉద్యం మరియు ఉద్యం అసిస్ట్ పోర్టల్ లో నమోదు చేయడం దీని ముఖ్య ఉద్దేశమన్నారు. అలాగే, ఎంఎస్ఎంఈ లకు అవగాహన శిబిరాలు నిర్వహించి ఉద్యం మరియు ఉద్యం అసిస్ట్ లో కూడా నమోదు చేయడం జరుగుతుందని, దీని ద్వారా వివిధ రకాల ప్రభుత్వ ప్రోత్సాహకాలను పొందేందుకు అర్హులు అవుతారని, బ్యాంకు రుణ సదుపాయాలు సులభతరం అవుతాయన్నారు. అన్ని రకాల దుకాణాలు, వ్యాపారాలు, తయారీ పరిశ్రమలు, సేవా పరిశ్రమలు ఇందులో భాగంగా సర్వే నిర్వహించబడతాయన్నారు. వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు తప్పకుండా సర్వేకు సహకరించాలన్నారు.

ప్రతిపేదవాడి సొంతింటి కలను నిజం చేసిన వైయస్ జగన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలోని ప్రతిపేదవాడి సొంతింటికలను నిజం చేసిన ఘనత ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి కే చెల్లుతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్‌బి అంజద్ బాష అన్నారు. శనివారం కడప నగరంలోని ఎం.ఎస్ రోడ్డులోని వైయస్సార్ ఆడిటోరియంలో నవరత్నాలు-పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా ఉపముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ బాషా, మేయర్ సురేష్ బాబు లు ముఖ్యఅతిథిగా పాల్గొని 11,433 ఇంటి రిజిస్ట్రేషన్ పట్టాలను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సొంత ఇంటి కల ప్రతి పేదవాడి కలని,ఈ ప్రభుత్వం హయంలో పేదలందరికీ ఇళ్ల పట్టాలు అందిస్తున్నందుకు ఆనందంగా ఉందని తెలిపారు. పేదలందరికి ఇంటి స్థలం ఇవ్వాలన్న సంకల్పంతో ప్రభుత్వ భూములు లేని చోట్ల ప్రవేటు భూమిని ప్రభుత్వం కొనుగోలు చేసి ఇచ్చిందన్నారు.అలాగే కడపలో నూట పది ఎకరాల్లో నానాపల్లె లో కోట్ల రూపాయల ప్రవేటు భూమిని కొనుగోలు చేసి సుందరమైన లేఅవుట్ ఏర్పాటు చేసి అక్కడ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపి కార్పొరేటర్లు వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు: పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్

విశాలాంధ్ర – సుండుపల్లె : మండలంలోని ఎంకేఆర్ జూనియర్ కళాశాలలో శనివారం ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. ఇంటర్ ద్వితీయ సంవత్సరం 242 మంది గాను 215 మంది విద్యార్థులు పరీక్ష రాసారని. 27 మంది విద్యార్థులు గైరాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ శైలజ తెలిపారు.పరీక్షా కేంద్రం వద్ద ఎస్ఐ ఎస్ కె ఎం 144 సెక్షన్ అమలు చేశారు.

ఏబీవీపీ స్టూడెంట్ మేనిఫెస్టో

గోడపత్రికలు విడుదల

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆంధ్రప్రదేష్ విద్యారంగ పునర్జీవం కోసం అఖిల భారతీయ విధ్యార్థి పరిషత్(ఏబీవీపి) ఆధ్వర్యంలో మార్చి 5వ తేదిన తిరుపతిలో జరగబోయే స్టూడెంట్ మేనిఫెస్టో విజయవంతం చేయాలని బీజేపి ప్రొద్దుటూరు అసెంబ్లీ కో కన్వీనర్ పర్లపాడు గౌరి శంకర్ చేతలమీదుగా గోడపత్రికలువ ఇడుదల చేశారు. ఈ సంధర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోడూరు మల్లికార్జున మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ విద్యావ్యవస్థ ఆధ్వానంగా మారిందని, నిరుద్యోగులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు నిరుద్యోగులను మోసం చేస్తూ పాలన చేశాయి అన్నారు. విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తుల ఊబిలో చిక్కుకున్నాయి, ఒక్క ప్రభుత్వం కూడ విద్యారంగాన్ని పటిష్టం చేయకుండా నిర్వీర్యం చేయడం జరిగిందని అన్నారు. ఈ సభకు విధ్యార్థులందరు కదలి రావాలని ఏబీవీపి పిలుపునిస్తుందని అన్నారు.

15వ వార్డులో ఎమ్మెల్యే విసృత ప్రచారం

విశాలాంధ్ర్-ప్రొద్దుటూరు: మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో కౌన్సిలర్ ముదిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధ ర్భంగా వారు ప్రతి ఇంటికి వెల్లి రాబోయే ఎన్ని కల్లో వైఎస్సార్ కాంగ్రేస్ పార్టీ గుర్తు ఫ్యాన్‌కు ఓటు వేయాలని అభ్యర్ధించారు. ఈ సంధర్భంగా ఎమ్మె ల్యే విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ప్రచారా నికి ప్రజల నుండి అనూహ్యమైన స్పందన వస్తోం దని, తాము ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తామని ప్రజలు బాహాటంగా చెబుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైపాకా రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, పోలీస్‌కంప్లైంట్ అధారిటి మెంబర్ కాకర్ల నాగశేశవారెడ్డి, వైసీపీ నాయకులు రాజారాంరెడ్డి, లక్కిరెడ్డి పవన్, పల్లా మోహన్ రెడ్డి, టౌన్‌బ్యాంక్ చైర్మెన్ వెల్లాల కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

మహిళా తాహాశీల్దార్ పై చర్యలేవి:సిపిఐ

విశాలాంధ్ర - బద్వేలు : అట్లూరు మండలం తాహాశీల్దార్ కార్యాలయం గతంలో అవినీతికి అడ్డాగా మారిన విషయం తెలిసిందే.అప్పటి మహిళా తాహాశీల్దారు అసైన్మెంట్ కమిటీ పేరుతో అవినీతికి పాల్పడి జలగలా మారి పేద మధ్య తరగతి ప్రజల రక్త మాంసంలను పీల్చి వేసింది. అమాయక రైతులకు మాయ మాటలు చెప్పి డబ్బులు గుంజుకోవటం లో సిద్ధహస్తురాలైన అధికారిపై నమ్మకంతో అప్పులు చేసి పరుగోపరుగున నగదు అప్పజెప్పిన రైతులు. ఆమెకు స్థానం చలనం కలగడంతో లబోదిబోమంటున్నారు. ఇది ఇలా ఉండగా భూ కబ్జాదారులకు కొమ్ముకాశి ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను ఆక్రమింప చేయటంలో సిద్ధహస్తురాలుగా చెప్పవచ్చు. కార్యాలయం ఆధునీకరణ విషయంలో ప్రజల నుండి వివిధ రాజకీయ పార్టీల నాయకుల నుండి భూమాఫియా గాళ్ళ నుండి అధిక మొత్తంలో వసూలు చేశారు. మండలంలో పనిచేసిన అనంతికాలంలోనే దాదాపు కోటి రూపాయలు సంపాదించినట్టు బోగట్టా..? వివిధ గ్రామాల గ్రామసభల నందు మిగతా ప్రభుత్వ శాఖల అధికారులు మరియు మీడియా ఎదుటే ప్రజలు ఆమెను నిలదీసినప్పటికీ ఫలితం మాత్రం శూన్యమైంది. ఈ మహిళా తాహాశీల్దార్ అవినీతి లీలలుపై వివిధ పత్రికలలో వరుస కథనాలు. ప్రచురితం అయినప్పటికీ పైగా డివిజనల్. జిల్లా ఉన్నతాధికారులు కు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందినప్పటికీ. ఉలుకు పలుకు లేదు. అంటే అడ్డు అదుపు లేకుండా అవినీతి అధికారులు ఎవరైనా ప్రజలను దోచుకోవచ్చా..? వ్యవస్థల మీద ప్రజలకు నమ్మకం ఎలా కలుగుతుంది. స్వయంగా విచారిస్తా బాధితులకు న్యాయం చేస్తా అని హామీ ఇచ్చిన ఆర్డీవో ప్రస్తుతం మిన్న కుండిపోయారు. రెవిన్యూ డివిజన్ కార్యాలయం నందు ఎవరి వాటా వారికి ముట్టినందునే ఆమెకు ఉన్నతమైన స్థానం కల్పించారని జనం బోగట్టా..! నిజాయితీ గల జిల్లా జాయింట్ కలెక్టర్ స్వయంగా విచారిస్తే కానీ వాస్తవాలు వెలుగులోకి రావన్నారు.

విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిందే
వద్దమాను వీరశేఖర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు

మహిళా తాహాశీల్దార్ పై మండలంలో ఎన్నో అవినీతి ఆరోపణలు ఉన్నాయని అక్రమార్జనే ధ్యేయంగా ఇక్కడ పనిచేసినట్లు ప్రజల వద్ద రుజువులు ఉన్నాయి. నిఘా సంస్థలు నిగ్గు తేల్చి కఠిన చర్యలకు సిఫార్సులు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ గా ఇదివరకే ఆందోళన కార్యక్రమాలు నిర్వహించామని ఇదే నాన్చుడి ధోరణి ఉన్న తాధికారులు అవలంబిస్తే జిల్లా వ్యాప్త ఆందోళనకు పిలుపునిస్తాం.

ఎంఎస్‌పికి కాంగ్రెస్ చట్టపరమైన హామీ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి జకరయ్య, ప్రధాన కార్యదర్శిఅబ్దుల్ సత్తార్‌లు మాట్లాడుతూ దేశంలో ఇప్పటివరకు 60శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. మనది వ్యవసాయ ఆధారిత దేశం. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో నాగార్జునసాగర్ వంటి భారీ తరహా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంతో పాటు నాంది పలికింది. 1966-67 ఆర్థిక సంవత్సరంలో మొదటిసారి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పంటకు కనీస మద్దతు ధర ప్రకటించింది. కానీ రైతులు స్వామినాథన్ కమిటీ రిపోర్టును అమలు చేయాలని ఢిల్లీలో 365 రోజులు ఆందోళన నిర్వహించి, ఆందోళనల సందర్భంగా 720 మంది రైతులు బిజెపి ప్రభుత్వం ఉత్తుత్తి హామీలు ఇచ్చి ఆ తరువాత కార్యాచరణ రూపు దాల్చలేదు. మళ్లీ దేశ వ్యాప్తంగా రైతాంగం ఫిబ్రవరి 21వ తారీకు నుండి ఢిల్లీలో తిరిగి ఆందోళనలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రైతుల కోసం పంటకు కనీస మద్దతు ధర అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని అలాగే స్వామినాథన్ కమిషన్ రిపోర్టును అమలు చేస్తామని ప్రకటించింది. దీనికి కాంగ్రెస్ పార్టీగా మేము చాలా సంతోషిస్తున్నాం. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసి మొదటి నుండి రైతాంగాన్ని ఆదుకుంటున్నది కాంగ్రెస్ పార్టీయేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఏఐసిసి పిలుపుమేరకు సభలు సమావేశాలు నిర్వహించి ఈ విషయమై రైతులలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తామని అందుకోసం పోరాడుతామని పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

తమ పట్ల దుష్ప్రచారం చేయడం సరికాదు
దేవిరెడ్డి చైతన్యరెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మాజీమంత్రి వైఎస్ వివేకా హత్య కేసుకు సంబంధించి ఒక పథకం ప్రకారమే తమ పట్ల దుష్ప్రచారాన్ని కొనసాగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని నగరానికి చెందిన ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ దేవిరెడ్డి చైతన్యరెడ్డి తెలిపారు. శనివారం కడప నగరంలోని శంకర్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కడప కేంద్ర కారాగారంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు రెండు, మూడు నెలల కిందట నిర్వహించగా ఆ క్యాంపుకు తనతోపాటు అనేక మంది వైద్యులు వెళ్లడం జరిగిందన్నారు. ఈ క్యాంపు ప్రారంభమైనప్పటి నుంచి సూపరింటెండెంట్, డిప్యూటీ సూపరింటెండెంట్, పది మంది జైలర్లు, ఇతర వైద్యుల సమక్షంలో అనారోగ్య సమస్యలపై తగిన వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. ఆ మెడికల్ క్యాంపును ఆధారంగా చేసుకుని కథను అల్లి తమపై అర్థం లేని ఆరోపణలు చేయడం దారుణమన్నారు. ఆ ప్రాంతంలో ఎవరినైనా బెదిరిస్తే రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోతారన్న కనీసం ఆలోచన లేకుండా కథనం వండి వార్చారన్నారు. తనను బెదిరించారని చెబుతున్న దస్తగిరి బెదిరించిన పక్షంలో జైలు అధికారులు, జడ్జికి ఫిర్యాదు చేయవచ్చన్నారు. నర్రెడ్డి సునీత డైరెక్షన్‌లో అప్రూవర్ దస్తగిరి యాక్షన్ చేస్తున్నారన్నారు. తన తండ్రి శివశంకర్‌రెడ్డి బెయిల్ పిటీషన్ వేయగానే ఏదొక కట్టుకథ తెరపైకి రావడం సర్వసాధరణంగా మారిందన్నారు. చేయని తప్పుకు తన తండ్రి రెండున్నర సంవత్సరాలుగా జైలులో ఉన్నా తాము ఏనాడూ మీడియా ముందుకు వచ్చి మాట్లాడలేదన్నారు. నర్రెడ్డి సునీత, దస్తగిరిలు ప్రణాళిక బద్ధంగా వ్యవహరిస్తూ ఆరోపణలు చేయడం ఏమాత్రం సరికాదని ఆయన వివరించారు. అయినప్పటికీ న్యాయస్థానాలపై తమకు నమ్మకం ఉందని, వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆయన వివరించారు.

అణుబాంబు కన్నా భయంకరమైన వ్యాధి ఎయిడ్స్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అణు బాంబు కన్నా అతి భయంకరమైన ఎయిడ్స్ వ్యాధి అని నటరాజ వీధి నాటక కళాబృందం వారు పేర్కొన్నారు.శనివారం సాయంత్రం ఐసిటిసి ఆధ్వర్యంలో కోడూరు పాత బస్టాండు, రైల్వేస్టేషన్ ఏరియాలలో జరిగిన వీధి నాటిక ద్వారా స్థానికులలో అవగాహన తెచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిడ్స్ కు మందు లేదు,నివారణ ఒక్కటే మార్గం అని పేర్కొన్నారు.ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన అవగాహనతోనే సాధ్యమన్నారు.అది ఒక నిశ్శబ్ద ప్రళయం, అకస్మాత్తుగా విలయం సృష్టించే ఉపద్రవం దానికి తారతమ్యం అనే భేదం లేదన్నారు.మనిషిని నిస్సత్తువ చేసి నిశ్శబ్దంగా కబళించి వేసే ఉపద్రవం పేరే ఎయిడ్స్ అన్నారు.ఎయిడ్స్ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే ప్రమాదకరమన్నారు.రెండు ప్రాంతాలలో వేసిన వీధి నాటకానికి స్థానికులలో విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఐసిటిసి కౌన్సిలర్ వి సాదక్ మస్తాన్, సిడిఎస్ పిఎం ఇందిర, ఓ ఆర్ డబ్ల్యు డి వెంకటేష్, పిఐఎస్ లక్ష్మి ,వాసు, విజయమ్మ, కడప ఓఆర్ డబ్ల్యు విజయ, ఎల్ డబ్ల్యు ఎస్ సి.రామ సుబ్బారెడ్డి నటరాజ వీధి నాటక బృందం తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-కాశినాయన: ఈనెల మూడవ తేదీ నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్ సిహెచ్ఓ భవ్య పిలుపునిచ్చారు. శనివారం కాశి నాయన మండలం లోనిరెడ్డి కొట్టాలగ్రామంలో హెచ్ . ఎం. రవీంద్రబాబు ఆధ్వర్యంలో విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.నిండుజీవితానికి రెండుచుక్కలు, పల్స్ పోలియోను విజయవంతంచేయండిఅంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సి. హెచ్ .ఓ.భవ్య మాట్లాడుతూ అప్పుడే పుట్టినబిడ్డమొదలు ఐదు సంవత్సరాలలోపు వయసుపిల్ల లకుతప్పకుండా పోలియోచుక్కలు వేయించాలన్నారు.కత్తెరగండ్ల పంచాయతీ పరిధిలోని రెడ్డికొట్టాల, చెన్నవరం,బాలరాజుపల్లెలలోనిప్రభుత్వ పాఠశా లలలో పోలియో కేంద్రాలనుఏర్పాటు చేసినట్లు భవ్య తెలిపారు. తల్లిదండ్రులుతమ బిడ్డల నుపోలియోకేంద్రాలకు తీసుకువచ్చి పోలీయోచుక్కలు వేయించాల న్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యసిబ్బంది ఆదిలక్ష్మి, సుహాసిని, భారతి, చెన్న కృష్ణమ్మ ఉపాధ్యాయులు మహేష్ కుమార్ సురేష్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ముక్తి రామేశ్వరం ఆలయ చైర్మెన్‌గా మార్తల రాజారెడ్డి

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక ముక్తి రామేశ్వరం లో పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు సమక్షంలో ఆలయ చైర్మెన్‌గా మార్తల రాజారెడ్డిని ప్రమాణస్వీకారం నిర్వహించారు. అదేవిధంగా ఆలయ ధర్మకర్తలుగా శ్రీనివాసులు, కామిశెట్టి సుప్రియ, నల్లబోతుల కాత్య, ఎల్లనూరు జోష్ణ, ఎం.తులసమ్మ, ఎక్స్ అఫిషియో సభ్యులుగా రాజశేఖర్ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, రామేశ్వరంలో వెలసిన అతి పురాతనమైన దేవాలయం శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి ఆలయం అని, భక్తులకు ఆధ్యాత్మిక ఆలోచనలు పెంచాలని అన్నారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని చైర్మెన్ మార్తల రాజారెడ్డి తెలిపారు. తనకు స్వామి సన్నిధిలో సేవ చేయడం ఆనందంగా ఉందని తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మీదేవి నాగరాజు, ఆప్కాబ్ చైర్మెన్ మల్లెల ఝాన్సీరాణి, ఎంపీపీ సానబోయిన శేఖర్‌యాదవ్, వైకాపా పట్టణ మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, మాజీ ఆలయ చైర్మెన్ పల్లేటి శంకర్‌రెడ్డితో పాటు వైకాపా నాయకులు, కార్యకర్తలు భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ప్రసాద్ బాబుని కలిసిన నాయకులు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రాయచోటి నియోజకవర్గం చిన్నమండం మండలం దిగువ గొట్టివీడు రామాపురం టీడీపీ నాయకులు టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబుని తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి తమ సంపూర్ణ మద్దతును తెలియ జేశారు. పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో 6వ తరగతికి
దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-రాయచోటి: సంబేపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 2024 -25 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓసి,బిసి విద్యార్థులు దరఖాస్తు రుసుం రూ 150 ఎస్సీ ,ఎస్టీ విద్యార్థులు దరఖాస్తు రసం రూ75 చెల్లించి మార్చి 31వ తేదీ లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి అన్నారు. రిజర్వేషన్లు ప్రవేశ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా సీట్లు కేటాయిస్తామని తెలిపారు. సమాచారంకొరకు 98493 18618 నెంబర్ కు సంప్రదించగలరని తెలిపారు.

నిశ్చితార్థ వేడుకల్లో ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని ముడమాల వైసిపి యువ నాయకులు, సచివాలయం కన్వీనర్ కొనకొండు నరసింహులు నిశ్చితార్థ వేడుకకు మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, తనయుడు మైదుకూరు నియోజకవర్గ సమన్వయకర్త నాగిరెడ్డితో పాటు బ్రహ్మంగారి మఠం ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, సర్పంచ్ పెద్దిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మరియు వైకాపా సీనియర్ నాయకులు శీలం రామ గురివిరెడ్డి, మైదుకూరు మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ శంకర్ రెడ్డితో పాటు పలువురు వైకాపా కార్యకర్తలు, నాయకులు హాజరయ్యారు. అనం తరం కాబోయే దంపతులను ఎమ్మెల్యే ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, జోగయ్య, సుబ్బరాజ తదితరులు పాల్గొన్నారు.

చెరువులో చేపలు పడుతుండగా విద్యుత్ షాక్

గాయపడ్డ కర్ణాటక యువకుడి మృతి

ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం

విశాలాంధ్ర-మదనపల్లి: తంబళ్లపల్లి నియోజకవర్గంలోని మొలకలచెరువు మండలం,మద్దినాయునిపల్లి చెరువులో శనివారం ఉదయం ఘోరం చోటు చేసుకుంది. చెరువులో చేపలు పడుతున్న కర్ణాటక రాష్ట్రం దావనగిరి జిల్లా, సుడికేర్ వసల్లికి చెందిన నాగప్ప కొడుకు ఫకీర్(30) మద్దినాయుని పల్లి గ్రామానికి చెందిన కిరణ్ సహచరులతో కలసి చేపలు పట్టి ఇస్తుంటాడు. ఈ క్రమంలో మద్ది నాయునిపల్లి చెరువులో ఉదయం చేపలు పడుతుండగా, ఫకీర్ తలకు విద్యుత్ వైర్లు తాకడంతో కరెంటు షాక్ కొట్టి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. చెరువులో చేపలు పడుతున్న సహచరులు గుర్తించి బాధితుని చికిత్స కోసం వెంటనే 108సిబ్బంది మస్తాన్, బావాజాన్ ల సాయంతో హుటాహుటీన మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి, ప్రథమ చికిత్సల అనంతరం అతని పరిస్థితి విషమించడంతో తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. కుటుంబీకులు వెంటనే అతన్ని బెంగుళూరుకు తరలించారు. అతను చికిత్స పొందుతూ మృతిచెందారు. ములకలచెరువు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. లిట్రాన్స్కో అధికారుల నిర్లక్ష్యం కారణంగానే విద్యుత్ వైర్లు చెరువులో తలకు తగిలే అంత ఎత్తులో వేలాడుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు కరెంట్ షాక్ కొట్టడం వల్ల కర్ణాటక వాసి తీవ్రంగా గాయపడి ప్రాణాలు పోయాయి. ట్రాన్స్కో అధికారులు హడావిడి చేయడాన్ని తప్పు పట్టారు. మొలకల చెరువు పోలీసులు ఘటన స్థలం వద్దకు చేరుకొని ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు. చూడాల్సి ఉంది.

మయూర్నాద్ మృతి టిడిపికి తీరని లోటు



విశాలాంధ్ర-రామసముద్రం : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మయూర్నాథ్ శనివారం మృతి చెందారు ఆయన మృతి తెలుగుదేశం పార్టీ కి తీరనిలోటు అని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు 40 సంవత్సరాలకు పైగా రాజకీయ సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుని కోల్పోవడం పార్టీకి పూడ్చలేని లోటు అని చెప్పారు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయ్ కుమార్ గౌడ్ కృష్ణంరాజు యాదవ్ కొండూరు నారాయణరెడ్డి తెలుగు యువత అధ్యక్షులు ప్రశాంత్ శివ శంకర్ బిసి సెల్ వెంకటరమణచిత్తూరు ఎంపీ రెడ్డప్ప తెలుగుదేశం పార్టీ నాయకులు నూతన కాలువ శ్రీనాథ్ రెడ్డి మదనపల్లి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు యశస్విరాజ్ బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ తెలుగుదేశం పార్టీ నాయకులు వైకాపా నాయకులు వేసి శ్రద్ధాంజలి ఘటించారు వారి కుటుంబానికి ప్రాగాఢ సానుభూతి తెలియపరిచారు బ్రాహ్మణ సంప్రదాయం ప్రకారం రామసముద్రంలో మయూర్నాథ్ మృత దేహానికి అంత్యక్రియలు కుటుంబ సభ్యులు నిర్వహించారు.

తంబళ్లపల్లి అభివృద్ధి చల్లపల్లెతోనే సాధ్యం

విశాలాంధ్ర-మదనపల్లె : తంబళ్లపల్లి రాజకీయ నాయకుడిగా సుదీర్ఘ అనుభవం కలిగిన నేతగా చల్లపల్లి నరసింహారెడ్డిని బిజెపి అభ్యర్థిగా పార్టీ అధిష్టానం ప్రకటించాలని నియోజకవర్గ బిజెపి పార్టీ నాయకులు,చల్లపల్లి అబిమానులు డిమాండ్ చేశారు.శనివారం మదనపల్లి పట్టణంలో స్థానిక సొసైటీ కాలనీలో చల్లపల్లి స్వగృహంలో బిజెపి నాయకులు, చల్లపల్లి అభిమానులుఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉమ్మడి పార్టీలతో బిజెపి కలిసి నడిస్తే స్వతంత్ర అభ్యర్థిగానైనా ఎన్నికల బరిలో నిలిచిన తమంతా కలసి పనిచేసి గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంపై బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లి నరసింహ రెడ్డి స్పందిస్తూ తాను బిజెపిలో చేరినప్పటి నుంచి ప్రజలకు అండగా ఉంటూ హత్య,ఫ్యాక్షన్ రాజకీయాలకు దూరంగా,నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం అడుగులు వేయడం జరిగిందని స్పష్టం చేశారు.తన చివరి శ్వాస వరకు నియోజకవర్గ ప్రజలకు అండగా ఉండటమే కాకుండా అభివృద్ధి చేసుకోవడానికి సహకారం అందిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

వివేకా హత్య కేసులో జగన్ రెడ్డి పాత్రపై విచారణ జరగాలి

విశాలాంధ్ర-మదనపల్లె: ఈ సందర్భంగా మదనపల్లె నియోజకవర్గ నాయకులు మాట్లాడుతూ వివేకానంద రెడ్డి హత్య కేసులో జగన్ రెడ్డి పాత్రపై విచారణ జరగాలని టీడీపీ మదనపల్లె పట్టణ అద్యక్షులు జోలేపాలెం భవాని ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. రాజకీయ లబ్దికోసం వైఎస్ వివేకానంద రెడ్డిని జగన్ ముఠానే హతమార్చింది గొడ్డలి పోటుతోనే బాబాయి చనిపోయారని జగన్ రెడ్డి అంత కచ్చితంగా ఎలా చెప్పారు. సీబీఐ విచారణ పిటిషన్ వేస్తానని సునీతమ్మ అంటే జగన్ ఎందుకు ఆపారు. మొదట సీబీఐ విచారణ కోరిన జగన్ రెడ్డి తరువాత వద్దు అనడం వెనుక కారణాన్ని రాష్ట్ర ప్రజలకు చెప్పాలన్నారు. జగన్ రెడ్డి సీఎం కాగానే కేసు విచారణలో పురోగతి ఎందుకు ఆగిపోయింది? తన తండ్రికి న్యాయం చేయాలని కూతురు పోరాడుతుంటే తమ్ముడిని సీబీఐ అరెస్ట్ చేయకుండా జగన్ అడ్డుపడ్డారు. హై ప్రొఫైల్ కేసులో కూడా ఇంత జాప్యానికి జగన్ రెడ్డి కారణం అని సునీతమ్మ చెప్పారు.నిజం బయటకు రాకుండా సీఎం జగన్ రెడ్డి ఆపుతున్నారన్నారు. కర్నూలులో అవినాష్‌ను అరెస్టు చేయడానికి వస్తే ఉద్రిక్త వాతావరణం సృష్టించింది వైసీపీ నేతలే తన సోదరి వైఎస్ సునీత రెడ్డి అడుగుతున్న ప్రశ్నలకు జగన్ రెడ్డి అండ్ కో సమాధానం చెప్పాలన్నారు. 15. జగన్ రెడ్డి ఇప్పటికైనా ప్యాలెస్ నుంచి బయటకు వచ్చి వివేకానందరెడ్డిని చంపిన నిజం ఒప్పుకోవాలన్నారు.

విలువలు, విశ్వసనీయత, మాట తప్పను.. మడమ తిప్పను లాంటి సోది డైలాగులు చెప్పడం ఇకనైనా వైసీపీ నాయకులు ఆపాలి, వివేకాను చంపిన వారిని వదిలిపెడితే మంచికి, చెడుకు అర్థం లేకుండా పోతుందన్నారు. పేదలు, పెత్తందార్లకు మధ్య యుద్ధం కాదు... హంతకులకు, రాష్ట్ర ప్రజలకు మధ్య యుద్ధం, హత్యా రాజకీయాలకు... అభివృద్ధి రాజకీయాలకు మధ్య యుద్ధం, వంచన, మోసం, కుట్రలు, కుతంత్రాలు చేసే పార్టీకి... అభివృద్ధి, సంక్షేమం చేసే పార్టీలకు మధ్య యుద్ధం అన్నారు. సునీతమ్మ చేస్తున్న న్యాయ పోరాటంలో ఆమెకు టీడీపీ అండగా ఉంటుందని తెలిపారు. మన మాన, ధన ప్రాణాలకు రక్షణ ఉండాలంటే కచ్చితంగా సునీతమ్మ చెప్పినట్లుగా జగన్ రెడ్డిని ఓడించాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి పట్టణ అద్యక్షులు జోలేపాలెం భవాని ప్రసాద్ గారు, మోడెం సిద్దప్ప, నీలకంఠ, తులసీధర్ నాయుడు, దుర్గా ప్రసాద్, రవీంద్ర, సికిందర్, హరినాథ్, గంగ రాజు, మధు పాల్గొన్నారు.

గిరిజనుల గుడిసెలను కాల్చిన వారిపై చర్యలు

సెంటు స్థలంలో గుడిసెలు వేసుకుంటే దౌర్జన్యాలా-సిపిఐ ఖండన

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు నియోజకవర్గంలోని కె.వి.పల్లె మండలం మఠంపల్లి గ్రామపంచాయతీ కలికిరి వాండ్ల పల్లె గిరిజనులు 40 సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తూ ఉన్న వారిపైన వారి గుడిసెలను కాల్చివేసిన అల్లరి మూకల పైన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ నాయక్, సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి టి ఎల్ వెంకటేష్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల రంగారెడ్డిలు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వీరు శనివారం నాడు కలికిరి వాండ్లపల్లె గిరిజన గుడిసెలను సందర్శించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ నాలుగు రోజుల కిందట గిరిజనులు వేసు కున్న గుడిసెలను అక్రమంగా అగ్రకులాల వారు అధికార అండదండలతో దౌర్జన్యంగా గుడిసెలను పెరిక వేస్తూ అర్ధరాత్రి సమయంలో గుడిసెలను కాల్చివేస్తే గిరిజనులు స్థానిక కె.వి పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వడానికి వెళితే సంబంధించిన ఎస్సై ఫిర్యాదు తీసుకోకుండా గిరిజనులనే తిడుతూ భయభ్రాంతులను గురి చేయడం దౌర్భాగ్యమన్నారు. ఎక్కడ ఉన్నటువంటి అగ్రకులాల వారు ఎరికల కులస్తులు ఎక్కడ నివాసం ఉండకూడదు సుదూర ప్రాంతాలలో నివాసం ఉండాలని ఘోరంగా అసభ్యకరంగా తిడుతూ మానసికంగా హింసిస్తున్నారని అలాంటి వారిపైన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆదిత్య కళాశాలలో డిజైన్ థింకింగ్ పై అవగాహన

విశాలాంధ్ర -మదనపల్లి : మదనపల్లి సమీపంలోని పుంగనూరు రోడ్డు నందుగల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో" " ఐ ఐ టీ ప్రొఫెసర్ చే "డిజైన్" థింకింగ్ అండ్ ఇన్నోవేషన్ అనే అంశంపై సెమినార్ ఈ కార్య క్రమాన్ని మెకానికల్ ఇంజనీరింగ్, ఐఐసి నిర్వహించాయి. ఐఐటి తిరుపతిలోని మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ మరియు హెచ్ ఓ డి డాక్టర్,. రవిశంకర్ డిజైన్ థింకింగ్ ఇన్నోవేషన్ అనే అంశంపై సాంకేతిక ప్రసంగాన్ని అందించారు. ఈ సెమినార్ లో ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇన్నోవేషన్ ప్రాముఖ్యత గురించి వివరించారు. ఆయన సమాజానికి ఉపయోగపడే వివిధ వినూత్న డిజైన్లను కూడా వివరించారు. వివిధ రంగాలలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ప్రాముఖ్యతను వివరించారు. 3 ప్రింటింగ్ మిషన్ల ద్వారా అభివృద్ధి చేయబడిన బయో ఇంప్లాంట్స్ యొక్క నిజమైన కేస్ స్టడీస్ గురించి ఆయన చర్చించారు. క్రొత్త వినూత్న డిజైన్లతో కార్పొరేట్ కంపెనీలలో మంచి స్థానాలని పొందగలరని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్. రామలింగ రెడ్డి మెకానికల్ హెచ్ఓడి డాక్టర్. వివిఎన్ భాస్కర్ రిజ్వాన్ అలీ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుపతి షర్మిల న్యాయ సాధన సభ విజయవంతం

విశాలాంధ్ర-మదనపల్లి : తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ వేదికగా ఎపిసిసి అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలమ్మ నిర్వహించిన న్యాయ సాధన సభ ఉహించిన దానికంటే ఎక్కువ అన్ని వర్గాల ప్రజలు ఆదరించి విజయవంతం చేయడం జరిగిందని మదనపల్లె నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ పేర్కొన్నారు. శనివారం మదనపల్లె కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ ప్రత్యేక హోదా ద్వారానే ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని, ప్రత్యేక హోదా ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. ప్రదానమంత్రి నరేంద్ర మోడీ 10 సంవత్సరాల క్రితం మాటి ఇచ్చి తప్పిన ఎస్వీ యూనివర్సిటీ విషాయాన్ని గుర్తు చేస్తూ వై.ఎస్.షర్మిలమ్మ న్యాయ సాధన సభ నిర్వహించడం జరిగిందని వివరించారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రత్యేక హోదాకు కట్టుబడి పనిచేస్తుందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే మొట్టమొదటి అంశంగా ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తుందని, కాబోయే ప్రదానమంత్రి రాహుల్ గాంధీ ప్రత్యేక హోదా పై మొదటి సంతకం చేస్తారని వివరించారు. రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి హోదాను సాధించడంలో విఫలం చెందయన్నారు. మదనపల్లె అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ మాత్రమే చిత్తశుద్ధితో పని చేస్తుందని వెల్లడించారు. మదనపల్లె నియోజకవర్గం నుండి 10 కార్లు, 9 బస్సులలో వెయ్యి మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లడం జరిగిందని వివరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మదనపల్లె రూరల్ మండలం అధ్యక్షులు వై.సురేంద్ర రెడ్డి, నారాయణ రెడ్డి, మహబూబ్ పీర్, సయ్యద్, సోను, తదితరులు పాల్గొన్నారు.

దళితుల మనోభావాలు దెబ్బతీసిన సర్వేయర్ దేవిపై చర్యలు తీసుకోండి -బాస్

విశాలాంధ్ర-పీలేరు: కలికిరి మండల సర్వేయర్ దేవి దళిత ప్రజల మనోభావాలు దెబ్బతినే విధంగా ప్రవర్తించడంతో శనివారం తహసిల్దార్ కార్యాలయం ముందు భారతీయ అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కో కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ కలికిరి మండలం మేడికుర్తి గ్రామానికి చెందిన బంగి ఈశ్వరయ్య తన భూమి నీ సర్వే చేయాలని గత నెల తొమ్మిదో తేదీన కట్టడం జరి గిందన్నారు. ఆ తర్వాత సచివాలయం సర్వేయర్ ను సంబంధిత రైతు కలవడంతో మండల సర్వేయర్ దేవి ని కలవాలని రైతుకు సచివాలయం సర్వేయర్ చెప్పడంతో గత నెల 10వ తేదీన రైతు బంగి ఈశ్వరయ్య మండల సర్వేయర్ దేవిని కలిసి సంబంధిత డాక్యుమెంట్ చూపించారు. దీంతో ఆమె నేను సచివాలయం సర్వేయర్ తో మాట్లాడి చెబుతానని చెప్పారన్నారు. నాలుగు రోజుల తర్వాత సచివాలయం సర్వేయర్ నీ సంబంధిత రైతు కలవడంతో మండల సర్వేయర్ మేడం నాకు ఏ విషయం చెప్పలేదని సమాధానం చెప్పడంతో మండల సర్వేయర్ దేవిని కలవడంతో ఈరోజు రేపు అని కాలయాపన చేస్తూ నిర్లక్ష్యంగా సమాధానాలు చెప్పారన్నారు.నిన్నటి దినం సంబంధిత రైతు మండల సర్వేయర్ దేవిని కలవడంతో నా లాగిన్ చూపించడం లేదు అని నిర్లక్ష్య సమాధానాలు చెప్పడంతో భారతీయ అంబేద్కర్ సేన నాయకులతో దళిత రైతు బం గీ శ్వరయ్య సంప్రదించడంతో నేడు ధర్నా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. దీంతో కార్యాలయం లోపలికి బయటికి రాకపోకకు ఇబ్బందిగా మారడంతో సంఘ నాయకులతో డిప్యూటీ తహసిల్దార్ సయ్యద్ చర్చింరారు. బాస్ నాయకులు మండల సర్వే యర్ ఇక్కడికి వచ్చి సర్వేకు ఎప్పుడు వస్తారో తేదీని ప్రకటించేంతవరకు ధర్నాను విరమించేది లేదని బీస్మించి కూర్చున్నారు. అనంతరం మండల సర్వేయర్ తో డిప్యూటీ తహసిల్దార్ మాట్లాడి సంఘటన స్థలానికి పిలిపించి మాట్లాడడంతో ఈనెల 5వ తేదీన సర్వే చేస్తామని హామీఇ చ్చారు. రైతు బంగి ఈశ్వరయ్యకు ఈనెల 5వ తేదీ సర్వేకు వస్తామని నోటీస్ జారీ చేయ డంతో బాస్ నాయకులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు ముల్లంగి కృష్ణయ్య, వంగిమల్ల గురునాథ, కటారి గంగాధర్, నరసింహులు, కృష్ణ మూర్తి,వెంకటరమణ, సురేష్ కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు సైతం ఆక్రమణ

ప్రమాదాలకు ఆక్రమణదారునిదే బాధ్యత

విశాలాంధ్ర - వీరబల్లి : వీరబల్లి మండలం సంగంవాండ్లపల్లి గ్రామం సంగం వాండ్లపల్లి పక్కనే పల్లెకు దక్షణంగా నిత్యం స్కూటర్లు కార్లు స్కూల్ వ్యాన్ లు రాకపోకలతో రాద్దిగా ఉండే ఈ రోడ్డును సైతం ఆక్రమించి ప్రమాధాలకు కారకులవుతున్నారు. గతంలో ఇదే స్థలంలో స్థానికునికి యాక్సిడెంట్ జరిగి స్కూటర్ స్కూటర్ ఎదురు ఎదురు రావడంతో కనపడక యాక్సిడెంట్ జరిగి కాలు విరిగి మంచాన పడ్డాడు. రోడ్డును ఆక్రమించిన కారణంగా గోర ప్రమాధాలుజరిగి ప్రాణాలు గాలిలో కలిసే ప్రమాదం పొంచివుంది. సంగంవాండ్ల పల్లి లొ 5వ తరగతి వరకు స్కూల్ ఉంది. ఈ స్కూలుకు పక్క పల్లె నుండీ విద్యార్థులు వస్తుపోతూఉన్నారు. ఆక్రమణ కారణంగా రోడ్డు మూసుకు పోయింది. గతంలో జరిగినట్టు ప్రమాదాలు జరిగితే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందా లేక ఆక్రమణదారుడు తీసుకుంటాడా అని అధికారులు తెలపాలి. గతంలో పలుమార్లు గ్రామస్తులు అడగగా ఎవ్వరిని లెక్కచేయడం లేదు. అతన్ని అడగాలంటేనే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. నిత్యం రద్దిగా ఉండే ఈ రోడ్డును ఆక్రమణదారుని నుండీ విడిపించి ఆక్రమణలను తొలగించి ప్రజల ప్రాణాలు కాపాడవలసిందిగా స్థానికులు కోరుకుంటున్నారు.

ఈ క్రాప్ జాబితా అందుబాటులో

విశాలాంధ్ర -వల్లూరు : రైతు భరోసా కేంద్రాల్లో ఈక్రాప్ జాబితా అందుబాటులో ఉందని వల్లూరు మండల వ్యవసాయ అధికారిని సాయి జ్యోతి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ఈ క్రాప్ ముసాయిదా జాబితాను ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 12002 ఎకరాలలో సెనగ మినుము నువ్వులు వరి పంటలకు ఈ పంట నమోదు చేయడం జరిగిందన్నారు. ముసాయిదా జాబితాను ఒకటవ తేదీ నుంచి మూడవ తేదీ వరకు అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించడం జరుగుతుందని పంట సాగు చేసిన రైతులందరూ ఈ జాబితాను పరిశీలించుకోవాలని తెలియజేశారు. ఈ జాబితాలో రైతుల అభ్యంతరల కోసం గ్రామస్థాయిలో గ్రామసభలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. పంటల వారీగా పంట నమోదు చేసుకున్న రైతులు వివరాలు గ్రామస్థాయి సిబ్బంది ఈ గ్రామ సభలో చదివి వినిపించడంతోపాటు ఇందులో అభ్యంతరాలు ఏమైనా ఉంటే సంబంధిత విఏ లేదా వీహెచ్ఎకి రాతపూర్వకంగా ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ విస్తరణాధికారి మౌనిక రైతులు పాల్గొన్నారు.

ఆస్తిపన్ను బకాయిలపై వడ్డీ మాఫీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పురపాలిక పరిధిలో ఆస్తిపన్నుతో పాటు ఖాళీ స్థలాల పన్నుల బకాయిలపై రాష్ట్ర ప్రభుత్వం వడ్డీమాఫీ వెసులుబాటు కల్పించిందని మున్సిపల్ కమీషనర్ రామకృష్ణ శనివారం తెలిపారు. ఈ నెల 31వ తేదీలోపు ఇంటి పన్నుతో పాటు ఖాళీ స్థలాల పన్నులను పూర్తిగా చెల్లించే వారికి వడ్డీ మాఫీ వెసులుబాటు వర్తిస్తుందని ఆయన వివరించారు. కాగా పురప్రజలలో పన్నుల చెల్లింపుపై అవగాహన కల్పించేందుకు వీలుగా ఆటో ద్వారా మైకు ప్రచారం కొనసాగుతోందని ఆయన గుర్తుచేశారు. పలు ప్రాంతాల్లో ఇందుకు సంబంధించిన ఫ్లెక్సీల ద్వారా వడ్డీ మాఫీపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా మన్నారు. ఈ అవకాశాన్ని పురవాసులు వినియోగించుకొని వడ్డీ లేకుండా బకాయిలు చెల్లించి పట్టణ అభివృద్ధికి తమ తోడ్పాటునందించాలని ఆయన వినతి చేశారు. ఈ సమావేశంలో ఆర్ఓ గంగిరెడ్డి కూడా ఉన్నారు.

వైస్ సునీతమ్మ కు తెలుగు ప్రజలు అండగా ఉండాలి

టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మాజీ ఎంపీ, మాజీ మంత్రి వైస్. వివేకానంద రెడ్డి హత్య కేసు పైన వైస్ సునీతమ్మ చేస్తున్న న్యాయ పోరాటానికి 5కోట్ల ప్రజలు అండగా ఉండాలని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ అన్నారు. ఈ సందర్బంగా మన్సూర్ అక్బర్ విలేకరులతో మాట్లాడుతూ ఒక ముఖ్యమంత్రి తమ్ముడు, మరో ముఖ్యమంత్రి కి చిన్నాన్న హత్య జరిగి దాదాపు 5 సంవత్సరాలు అయ్యింది యింతవరకు ఆ కుటుంబానికి న్యాయం జరగక పోవటం ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. ఇది వైస్సార్ ప్రభుత్వానికి ఎంత చెడిపేసిన మాయని మచ్చ అని స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు ఆధ్వర్యంలో వివేకా కుమార్తె సునీతమ్మ కు 175 నియోజకవర్గంలో మద్దతుగా న్యాయం జరగాలని తెలుగు దేశం నాయుకులు పోరాటం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ హత్యారాజకీయాలపైన నిరంతర పోరాటం ఉంటుందన్నారు. వివేకా కేసులోని దోషులను శిక్షించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రధాని, ముఖ్యమంత్రి, కేంద్ర హోమ్ మంత్రి నరేంద్ర మోదీ, అమిత్ శా, జగన్ విఫలమయ్యారాని వారి వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సునీతమ్మ ఫ్యామిలీకి సిట్ ద్వారా జగన్ ప్రభుత్వం న్యాయం చేయలేదు, మోడీ ప్రభుత్వం సి.బి.ఐ ద్వారా న్యాయం చేయలేదు. తిరిగి సి.బి.ఐ మీదే కేసులు పెట్టిచ్చే స్థాయికి కేంద్ర ప్రభుత్వం దిగజారింది. సి.బి.ఐ అంటే ప్రజల్లో చులకన భావన ఏర్పడిందని తెలిపారు. దీనికి కారణం పాలకులయితే, మరో కారణం ఐఏఎస్, ఐపీఎస్ అన్నారు. ఈలాంటి ప్రభుత్వంలో ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేదు. ఈ ప్రభుత్వంను ప్రజలు శాశ్వతముగా ఇంటికి పంపాలని ప్రజలకు కోరారు. కార్యక్రమంలో చెన్నూరు సిటీ అధ్యక్షులు చలపతి, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాదిండ్ల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న సీఎం

టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్

విశాలాంధ్ర -మైలవరం : రాష్ట్రములో వర్షము లేక రైతులు కరువుతో అల్లాడుతుంటే కరువు మండలాలు ప్రకటించి ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వకుండా రైతులను సీఎం జగన్ మోసం చేస్తున్నారని జమ్మలమడుగు టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ రెడ్డి ఆరోపించారు. శనివారం సాయంత్రం మండలంలోని వేపరాల గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ వెంటనే రైతులకు ఇన్పుట్స్ సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన మైలవరం లో టెక్స్టైల్ పార్క్ నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందంగా ఉందని అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వద్దిరాల గ్రామానికి మైలవరం నీరు వదిలి గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని అధికారులను కోరారు. మహానాడులో సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు చేనేత రంగాన్ని ఎంతో అభివృద్ధి పరిచారని ఇప్పుడున్న వైసీపీ ప్రభుత్వం చేనేత రంగాన్ని అట్టడుగు స్థానానికి దిగజార్చిందని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చేనేతలకు 200 యూనిట్లు ఫ్రీ గా కరెంటు ఇస్తామని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అలాగే జమ్మలమడుగు అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ,రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, సూర్య పెద్దిరాజు యాదవ్, కొండయ్య, క్లస్టర్ ఇంచార్జి రాజారెడ్డి,మల్లెల రవీంద్ర రెడ్డి, రెగడిపల్లె నారాయణ రెడ్డి , కిరణ్ రాయల్ రంగనాయకులు ,నరసింహారెడ్డి, నారాయణ, కొండయ్య, నాగేశ్వర్ రెడ్డి, మోహన్ రెడ్డి, సుబ్బరాయుడు, నాగ మోహన్, వెంకటేష్, శ్రీను, సుబ్బరాయుడు,ఓబులపతి, పాములేటి, రాజేష్ ఖన్నా, కృష్ణయ్య, సుబ్బరాయుడు, రంగనాథ్, వెంకటేష్,సురేష్, విశ్వనాధ్,టీడీపీ, జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటెయ్యండి

పొన్నోలు రాంప్రసాద్ రెడ్డి, సుమిత్రలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో త్వరలో వచ్చే ఎన్నికల్లో కడప నియోజకవర్గ అభ్యర్థి రెడ్డప్ప గారి మాధవి రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని మాజీ సర్పంచ్ పొనోలు రాంప్రసాద్ రెడ్డి ఆయన భార్య సుమిత్ర కడప నగరంలోని 40వ డివిజన్లో మరాఠీ నగర్ ప్రాంతంలో కడప నియోజకవర్గ తరుపున బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని చేపట్టారు పథకాలను ప్రజలకు వివరించి, సైకిల్ గుర్తుకు ఓటు వేసి కడప నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నీ గెలిపించాలని కోరుతూ ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచుతూ తిరిగారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బాధ్యులు గొడుగునూరు రాజశేఖర్, యస్సీ సెల్ జీవన్, 23 వ బూత్ ఇంఛార్జి జావేద్, లక్ష్మి దేవి ఈస్వరయ్య శ్రీకాంత్, సత్తార్ పాల్గొన్నారు.

రంగసముద్రం పంచాయతీలో

వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధా ఇంటింట ప్రచారం

విశాలాంధ్ర -పోరుమామిళ్ల రూరల్ : రానున్న 2024 ఎన్నికలు సమయంలో జగన్మోహన్ రెడ్డిని సీఎం చేసుకునేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బద్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ సుధా, బద్వేల్ నియోజకవర్గం యువ నాయకులు దేవసాని ఆదిత్యనాథ్ రెడ్డిలు ఇంటింట ప్రచారం చేసి 2019 నుంచి 2024 వరకు ప్రతి ఇంటికి జగన్మోహన్ రెడ్డి అందజేసిన సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ 2024 లో జరగబోవు ఎన్నికల్లో తనని గెలిపించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ్ ప్రతాపరెడ్డి, రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి నిర్వహించిన ఇంటింట ప్రచారంలో ప్రజలందరికీ తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు గిరి ప్రణీత్ రెడ్డి, ఆప్కోస్ చైర్మన్ కళ్యాణ్ చక్రవర్తి, జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మాలకొండయ్య, మహబూబ్ పీరా, చాపాటి నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ రాజశేఖర్, సాయి నారాయణరెడ్డి, భాష, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అరటి పంట దగ్ధం - ఆస్తి నష్టం

విశాలాంధ్ర-కాశినాయన: కాశి నాయన మండలం శివరామ పాలగిరి దగ్గరిలో11 విద్యుత్ లైన్ నుంచి మంటలు వ్యాపించి 12 ఎకరాలు అరటి ముగ్గురు రైతుల అరటి పంట పూర్తిగా కాలిబుడిడ అవ్వడంతో చేతికందిన పంట బూడిద పాలు అయినది. వెల్దుర్తి గాయిత్రికిచెందిన 5ఏకరాలుసుగంధ అరటి పంట పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది అక్షరాల ఐదు లక్షల రూపాయలు పంట నష్టం మరియు లక్ష రూపాయల విలువైన డ్రిప్పు పరికరాలు డ్రిప్పు పైపులు కాలి బూడిదయ్యాయి. మారో రైతు బాగ్యమ్మకు చెందిన5ఏకరాల సుగంధం అరటి పంట కూడ ఆగ్నికి ఆహుతి అయిందని 6 లక్షల రూపాయలు నష్టం జరిగిందని రైతులు వాపోయారు, మారో రైతు కు చెందిన 2ఏకరాలలో 2.5 లక్షలు నష్టం జరిగినట్లు రైతులు తెలిపారు తమను ప్రభుత్వం ఆదుకొని సాయం అందించవలసిందిగా వేడుకుంటున్నారు. ఈపోలం గాజుల పల్లి కి చెందిన సూరి కౌలు కు తీసుకున్నారు

ఉత్తమ పనితీరు కనబరచిన సిబ్బందికి అవార్డు అందచేసిన ఎస్పీ

విశాలాంధ్ర -కడప : పోలీస్ సిబ్బందిని ప్రోత్స హించే క్రమంలో జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ అత్యుత్తమ పనితీరు కనబ రచిన వారికి 'వీక్లీ బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు' ను అందచేస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ముగ్గురు సివిల్, ఇద్దరు ఎస్ఈబి, ఒక ఏ.ఆర్ సిబ్బందిని ఎంపిక చేసి నగదు రివార్డు, ప్రశంసా పత్రం అందచేసి ప్రత్యేకంగా అభినందించారు. బ్రహ్మంగారి మఠం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన హత్య కేసులో పరారీలో ఉన్న నిందితుడిని శ్రమించి ఎంతో చాకచక్యంగా అరెస్టు చేయడంలో కీలకపాత్ర పోషించిన సి.శ్రీనివాసులు (పి.సి 1186), ఈ.ఓబులయ్య (పి.సి 2769) లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. అంకితభావంతో విధులు నిర్వర్తించి స్ఫూర్తిదాయకం గా నిలిచారన్నారు. ఎన్నికల నేపథ్యంలో తాళ్ల ప్రొద్దుటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సుగుమంచిపల్లి చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీల్లో నలుగురు వ్యక్తులు ఎలాంటి బిల్లులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రూ. 35 లక్షల నగదు స్వాధీనం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించిన కానిస్టేబుల్ బి.వి శివనాగిరెడ్డి(పి.సి 2294) ని జిల్లా ఎస్.పి శ్రీ సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ ప్రత్యేకంగా అభినందించారు. అప్రమత్తతో, అంకితభావంతో విధులు నిర్వర్తించి స్ఫూర్తిదాయకంగా నిలిచా రన్నారు. పోలీస్ సిబ్బందికి నిర్వహిస్తున్న యాంటీ-రయట్ డ్రిల్ ను సిబ్బందికి తర్ఫీదు ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఏ.ఆర్ కానిస్టేబుల్ జి.వి సుబ్బ య్య(ఏ.ఆర్ పి.సి 3207) ను జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల గోవా రాష్ట్రానికి చెందిన మద్యాన్ని కారులో, స్కూటీలో అక్రమంగా తరలిస్తున్న 120 ఫుల్ బాటిళ్ల మద్యాన్ని స్వాధీనం చేసుకోవడంలో ఎన్ఫోర్స్మెంట్ హెడ్ కానిస్టేబుల్ కె.రమణయ్య, టి.వెంకట రెడ్డి కీలక పాత్ర పోషించారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో లో విధులు నిర్వర్తిస్తూ అక్రమ మద్యాన్ని తరలిస్తున్న నిందితులతో పాటు భారీగా మద్యం స్వాధీనం చేసుకోవడం పట్ల జిల్లా ఎస్.పి ప్రత్యేకంగా అభినందించారు. ప్రశంసా పత్రం, నగదు రివార్డు అందచేశారు. 'వీక్లీ బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు' అందుకున్న సిబ్బంది ముందు ఇదే స్ఫూర్తితో విధులు నిర్వహించాలని ఎస్పీ ఆకాంక్షించారు.

సమన్వయంతో శివరాత్రి ఉత్సవాలను జయప్రదం చేయాలి

కడప ఆర్డీఓ మధుసూదన్

విశాలాంధ్ర-సిద్దవటం : సిద్దవటం మండలంలోని వంతాటిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో 7,8,9 వ తేదీలలో శ్రీ నిత్యపూజాకొనలో జరగనున్న మహా శివరాత్రి మహోత్సవాలను మండల అధికారులు సమన్వయంతో జయప్రదం చేయాలని కడప ఆర్డీఓ మధుసూదన్ పిలుపునిచ్చారు. మండలకేంద్రమైన సిద్దవటం తహసీల్దార్ కార్యాలయంలో శనివారం మహా శివరాత్రి మహోత్సవాల సందర్భంగా మండల అధికారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ మహా శివరాత్రి మహోత్సవాల్లో నిత్యపూజయ్య స్వామిని దర్శించుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శివరాత్రి మహోత్సవాల్లో భక్తులకు నిత్యపూజకోనలో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటుగా మందుల కొరత లేకుండా వైద్య సిబ్బంది చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీసు సిబ్బందికి వివిధ డ్యూటీలు ఉన్న కారణంగా పోలీసు సిబ్బంది కొరత ఉందని పోలీసులకు మద్దతుగా పంచాయతీరాజ్ శాఖ సిద్దవటం, ఒంటిమిట్ట మండలాల నుంచి వాలంటీర్లు, సచివాలయం సిబ్బందిని వినియోగించుకో వాలన్నారు. అటవీ ప్రాంతంలో పార్కింగ్ సౌకర్యానికి, రోడ్డుకు ఇరువైపుల జంగిల్ క్లియరెన్స్ కు అటవీశాఖ సహకరించాలని రేంజర్ కళావతి ని సూచించారు. అలాగే నిత్యపూజ కొనలో ఎక్కడ పడితే అక్కడ ప్లాస్టిక్, వ్యర్థ పదార్థాలను పడివేయకుండా చర్యలు చేపట్టాలన్నారు. కడప డిఎస్పీ షరీఫ్ మాట్లాడుతూ ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనదారులు సహకరించాలన్నారు. నిత్యపూజ కోన ఆలయ ఛైర్మెన్ కొండారెడ్డి దాతలు ఉచితంగా నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేస్తారని పోలీసులు ట్రాక్టర్లను అనుమతించాలని డిఎస్పీని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మురాషావలి, ఎంపిడిఓ ఉమా మహేశ్వరరావు, ఒంటిమిట్ట సీఐ పురుషోత్తం రాజు, రేంజర్ కళావతి, ఎస్సై పెద్ద ఓబన్న, నిత్యపూజ ఆలయ ఛైర్మెన్ కొండారెడ్డి, ఈఓపిఆర్డీ పురామ్ సింగ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, ట్రాన్సకో ఏఈ జయచంద్ర, పంచాయతీరాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మంచి జరిగి ఉంటే ఆశీర్వదించండి: ఎమ్మెల్యే డా.సుధీర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ హయాంలో మంచి జరిగిందని భావిస్తే ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, తనను మరోమారు ఆశీర్వదించాలని స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి ప్రజలను కోరారు. శనివారం ఆయన ఎర్రగుంట్ల మండలం కలమల్ల గ్రామం కృష్ణానగర్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఆత్మీయంగా పలకరిస్తూ జనంతో మమేకమయ్యారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకోవడం కనిపించింది. ఈ ప్రభుత్వ హయాంలో ప్రతి కుటుంబానికి మంచే జరిగిందని ఆయన గుర్తుచేశారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందుకు అనుగుణంగా పాలన సాగించారని గుర్తుచేశారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రజలకు మంచి కన్నా నష్టమే అధికశాతం జరిగిందని ఆయన మండిపడ్డారు. జరుగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయడం ద్వారా అభివృద్ధికి బాటలు వేయాలని ఆయన అభ్యర్థించారు. అంతకుముందు ఎమ్మెల్యేకు స్థానిక శ్రేణులు ఘనస్వాగతం పలికారు. పలువురు ఎమ్మెల్యేను పూలమాలలు, దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పొన్నా శీనుతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారులు కీలక పాత్ర పోషించాలి

- ఎన్నికల కమీషన్ నిబంధనలు తప్పక పాటించాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారులు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సెక్టోరియల్ అధికారులకు సూచించారు. శనివారం రాయచోటి పట్టణంలోని గవర్నర్ ఫంక్షన్ హాల్ నందు 2024-సాధారణ ఎన్నికల నిర్వహణపై సెక్టార్ ఆఫీసర్లు మరియు సెక్టార్ పోలీస్ అధికారులకు జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశాన్ని సీరియస్గా తీసుకొని పనిచేయాలన్నారు. ఎన్నికలు జరిగే సమయంలోఎక్కడ ఏమి జరిగినా వెంటనే ఇన్సిడెంట్ రిపోర్టు తమకు పంపాలన్నారు. పోలింగ్ పూర్తయి బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్ వరకు తీసుకొచ్చే పూర్తి బాధ్యత మీరే తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపు, వీల్ చైర్స్, విద్యుత్, త్రాగునీరు మరుగుదొడ్లు, వెబ్ క్యాస్టింగ్ చేయుటకు అవసరమైన విద్యుత్ సౌకర్యాలు అన్ని సక్రమంగా ఉండేటట్లు చూసుకోవాలన్నారు. వల్నరబిలిటీ, క్రిటికల్, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి వెంటనే తమకు రిపోర్టు పంపాలన్నారు. సెక్టోరల్ అధికారులు ప్రణాళికాబద్ధంగా అన్ని ముందస్తు ఏర్పాట్లు చూసుకొని మీకు కేటాయించిన రూటు, పోలింగ్ స్టేషన్ లను ముందస్తుగా పరిశీలించాలన్నారు. ఓటు వేయడానికి వచ్చే ఓటర్లకు స్వేచ్ఛ వాతావరణం కల్పించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేటట్లు చూడాలన్నారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత పి ఓ,డైరీ,బ్యాలెట్ పేపర్స్ అకౌంట్ అన్ని సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలించి మీకు కేటాయించిన రిసెప్షన్ కేంద్రంలో అందజేయాలని సెక్టోరియల్ అధికారులను ఆదేశించారు. పిఓలు,ఏపిఓలకు సంబంధించిన ఫోన్ నెంబర్లను సెక్టోరియల్ అధికారుల వద్ద ఉంచుకోవాలన్నారు. భారత ఎన్నికల సంఘం రూపొందించిన సి - విజిల్, యాప్ గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకొని ఉండాలన్నారు. ఎన్నికల సమయంలో సి - విజిల్ యాప్ ను ఉపయోగించుకొని ఫిర్యాదులు చేయవచ్చున్నారు. పోలింగ్ రోజు ఎటువంటి సమస్యలు తలెత్తిన స్పీకింగ్ ఆర్డర్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారికి తెలియజేయాలన్నారు. పోలింగ్ ఏజెంట్లు ఓటర్లను సావధానంగా హ్యాండిల్ చేసే విధంగా చూడాలన్నారు. పోలింగ్ కు సంబంధించి పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు, పోలింగ్ తర్వాత రోజు చాలా జాగ్రత్తగా విధులు నిర్వహించాలన్నారు. సెక్టోరల్ అధికారులకు కేటాయించిన ప్రాంతంలోని బస చేయాలన్నారు. రిసెప్షన్ సెంటర్లో ప్రతి ఒక్కరు 100% అక్టివ్ గా ఉండాలన్నారు. ఎన్నికలలో ఓటు వేసే ఓటర్లు ఓటర్ స్లిప్ తో పాటు రేషన్ కార్డు,ఓటర్ కార్డు,ఆధార్ కార్డు,డ్రైవింగ్ లైసెన్సు,పోస్ పోర్టు, ఎంప్లాయ్ ఐడి కార్డు, ఏదైనా ఒకటి గుర్తింపు కార్డుతో వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. .ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, రాయచోటి, రాజంపేట, మదనపల్లె ఆర్డీవోలు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, డిపిఓ ధనలక్ష్మి, సెక్టోరల్ అధికారులు, సెక్టోరల్ పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కెఎస్ఆర్ఎం కళాశాల అధ్యాపకునికి పీహెచ్‌డీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర శివారులోని కే.ఎస్. ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రా నిక్స్ అండ్ కమ్యూని కేషన్ ఇంజనీరింగ్ విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న కే.పవన్ కుమార్‌కు కోనేరు లక్ష్మయ్య విశ్వవి ద్యాలయం (విజయవాడ) వారు పిహెచ్‌డి డిగ్రీని ప్రధానం చేశారని కళాశాల ప్రధానా చార్యులు డాక్టర్. వి.ఎస్.ఎస్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుచూ కోనేరు లక్ష్మయ్య విశ్వ విద్యాలయంలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ మచ్చా వేణుగోపాల రావ్ పర్యవేక్షణలో "హైయ్యర్ ఆర్డర్ స్పెక్ట్రల్ అనాలసిస్ బేస్డ్ అండర్ వాటర్ ఇమేజ్ రికవరీ టెక్నిక్స్" అనే అంశంపై పరిశోధన చేయడం వలన కోనేరు లక్ష్మయ్య విశ్వ విద్యాలయం పిహెచ్‌డి పట్టాను ప్రధానం చేశారు. ఈ పిహెచ్‌డి పట్టాను పొందడం పట్ల కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) ప్రధానా ఆచార్యులు డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి ప్రేమ్ కుమార్ , ఈ.సీ.ఈ విభాగాధిపతులు డాక్టర్.జి. హేమ లత, కళాశాల తోటి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పిహెచ్‌డి పొందిన వారిని అభినందించారు.

సృజనాత్మకతను పెంపొందించేందుకే

విద్యా వైజ్ఞానిక సంబరాలు

విశాలాంధ్ర-సిద్దవటం : విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకే విద్యా వైజ్ఞానిక సంబరాలు దోహదపడుతాయని పరమాత్మ సేవా సంస్థ అధ్యక్షులు మలిశెట్టి వెంకటరమణ, ఫారెస్ట్ ఆఫీసర్ బి. కళావతి, ఎస్బిఐ మేనేజర్ రమేష్ బాబు, జెడ్పీ హెచ్ఎం శ్రీరాములు అభిప్రాయపడ్డారు. స్థానిక శ్రీ నలంద ఉన్నత పాఠశాలలో విద్యా వైజ్ఞానిక సంబరాల్లో భాగంగా మూడవరోజు శనివారం పరమాత్మ సేవా సంస్థ అధ్యక్షులు మలిశెట్టి వెంకటరమణ, ఫారెస్ట్ ఆఫీసర్ బి. కళావతి, ఎస్బిఐ మేనేజర్ రమేష్ బాబు సిబ్బంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీరాములు, గణిత ఉపాధ్యా యుదు శ్రీనివాసులు, విద్యార్థులు, పి. కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మహబూబ్ భాషా, అమర్నాథ్, విద్యార్థులు, వెంకటేశ్వరపురం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ కేశవ, విద్యార్థులు, ఆరోగ్య శాఖ సిబ్బంది సందర్శించారు.